



సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 12 అక్టోబర్ 2022 బుధవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 236


## బొంకుడు ఆపి దసపల్లా భూములపై

# సమాధానం చెప్పు సాయిరెడ్డీ?

- సిటింగ్ జడ్జితో విచారణ జరిపించండి: మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు
- ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు : మాజీమంత్రి కళావెంకట్రావు
- దోపిడీనుంచి దృష్టిమళ్లించేందుకు ప్రాంతాల మధ్య చిచ్చు: ఎంపి రామ్మోహన్ నాయుడు
- పత్తిత్తు కబుర్లొద్దు... సిబిఐ విచారణ కోరి నిర్దోషిత్వం నిరూపించుకో: పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమా
- ముఖ్యమంత్రే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు: పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య
- ఉత్తరాంధ్రకు మూడున్నరేళ్లలో ఏంచేశారో చెప్పండి: మాజీమంత్రి కొల్లు రవీంద్ర
- అభివృద్ధి వికేంద్రీకరణ అంటే అడ్డగోలు దోపిడీ కాదు: మాజీమంత్రి కెఎస్ జవహర్



6 7 8 లో



5

## ఆప్తమిత్రునికి కన్నీటి వీడ్కోలు

ములాయం అంత్యక్రియలకు చంద్రన్న

## వికేంద్రీకరణ నినాదం వెనుక...


# ఆస్తుల కబ్జానే అసలు ఎజెండా!

- మరోసారి మోసపోవడానికి ఉత్తరాంధ్రవాసులు సిద్ధంగా లేరు!
- మూడురాజధానులకు చట్టబద్ధత లేదని కోర్టులు చెప్పలేదా?
- రాజధానిని మార్చే అధికారం లేదని తెలిసి కూడా జగన్నాటకం
- ప్రాంతీయ, కుల చిచ్చు పెట్టడానికే మూడు ముక్కలాట!



4

# మహాపురుషుడి మైలురాళ్లు




## బస్ షెల్టర్ల నిర్మాణం

ప్రయాణికుల సౌకర్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా బస్‌స్టాండ్లు, బస్ షెల్టర్లు నిర్మించారు అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

# మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## ఎన్టీఆర్ విద్యోన్నతి

దిగువ, మధ్యతరగతి విద్యార్థులు సివిల్ సర్వీసెస్ సాధించడానికి శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం 2015లో ప్రవేశపెట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్


సమాజాన్ని మార్చాలంటే
ఒక వెల్లువలా
ప్రజా చైతన్యం పెల్లుబకాలి.
నిస్వార్థ సేవకులు
రాజకీయాల్లోకి రావాలి
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : 45-60 ఏళ్ల ప్రతి బీసీ మహిళకు రూ.75 వేలు
112
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
అర్హులు 80 లక్షల
మంది ఉంటే
10% మందికి కూడా
ఇవ్వలేదు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# వికేంద్రీకరణ నినాదం వెనుక...

# విశాఖ ఆస్తుల కబ్జానే అసలు ఎజెండా!

- మరోసారి మోసపోవడానికి ఉత్తరాంధ్రవాసులు సిద్ధంగా లేరు!
- మూడురాజధానులకు చట్టబద్ధత లేదని కోర్టులు చెప్పలేదా?
- రాజధానిని మార్చే అధికారం లేదని తెలిసి కూడా జగన్నాటకం
- ప్రాంతీయ, కుల చిచ్చు పెట్టడానికే మూడు ముక్కలాట!



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

మూడున్నరేళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఉత్తరాంధ్రలోనే కాదు యావత్ రాష్ట్రంలో చెప్పుకోవడానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదు. నవరత్నాలు కూడా నవ మోసాలయ్యాయి. అందుకే గడపగడపకు వెళ్లే మంత్రుల్ని, ఎమ్మెల్యేల్ని ప్రజలు నిలదీస్తున్నారు. పన్నుల మోత, ధరల వాతతో ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతోంది. ప్రజావ్యతిరేకతను దారిమళ్లించేందుకు మూడురాజధానుల పేరుతో జగన్నాటకం మొదలెట్టారు. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పి జాబ్ లెస్ క్యాలెండర్‌ను విడుదలచేసి మోసంచేశారు. మద్యనిషేధం అమలు చేస్తామని ఓట్లు వేయించుకుని ఆ హామీని అమలు చేయకపోగా, రివర్స్‌లో మద్యం ధరలు పెంచి, నాసిరకం జె-బ్రాండ్లను విక్రయిస్తూ పేదల ఇళ్లు, ఒళ్లు గుల్ల చేస్తున్నారు. 40 నెలల పాలనలో రూ.2లక్షల కోట్లు దోపిడీ చేశారు. ప్రజల ధన,మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. అక్రమ కేసులు, వైసీపీ రౌడీల దౌర్జన్యాలపై ప్రజా తిరుగుబాటు పెరుగుతున్నది. తమ దోపిడీ నుండి ప్రజల దృష్టి మళ్లించడానికే ప్రాంతీయ, కుల చిచ్చుకు జగన్‌రెడ్డి తెరలేపారు. వికేంద్రీకరణ పేరుతో ప్రజలను మభ్యపెట్టడగానికి సరికొత్త రాగం అందుకున్నారు. మూడు ముక్కలకు చట్టబద్ధత లేదని హైకోర్టు, సుప్రీం కోర్టులు ఇప్పటికే స్పష్టం చేశాయి. అందుకే రాజధాని మార్పుపై శాసనసభకు అధికారం ఉండే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలని విజయసాయిరెడ్డి రాజ్యసభలో ప్రైవేటు బిల్లుపెట్టారు.రాష్ట్ర రాజధానిని మార్చే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉన్నదని జగన్ రెడ్డికి తెలుసు. తనకు అధికారం లేదని తెలిసికూడా జగన్ రెడ్డి మూడు ముక్కలాడడం ప్రాంతీయ, కుల చిచ్చు పెట్టడానికిగాక మరేమిటి?

1. మూడున్నరేళ్ల పాలనలో ఉత్తరాంధ్రలో ఏమీ అభివృద్ధి చేయలేదు. పైగా 40 వేల కోట్లు విలువైన భూములు కబ్జా చేశారు. 40నెలల్లో 72 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయంటే జగన్ రెడ్డి ముఠా దోపిడీ తీవ్రత అర్థమవుతోంది.
2. దస్ పల్లా భూముల్లోనే విజయసాయిరెడ్డి కుటుంబీకులు రూ.3వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు.
3. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ అమ్మకానికి పరోక్షంగా సహకరిస్తున్నారు.
4. విశాఖలో కలెక్టర్ ఆఫీస్,ఎమ్మార్వో కార్యాలయం, ఐటీఐ కాలేజ్ తోసహా 12ప్రభుత్వ అస్తులు కుదవ పెట్టి రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు. జగన్ రెడ్డికి చోటు ఇస్తే ఉత్తరాంధ్ర ప్రైవేటు ఆస్తులకు కూడా ప్రమాదంతెచ్చి పెట్టుకున్నట్లే. వాల్తేరు క్లబ్, ప్రేమసమాజం వృద్ధాశ్రమం వంటి వాటికి ప్రమాదం తెచ్చుకున్నట్లే.
5. శ్రీకాకుళం సాగునీటి కష్టాలు శాశ్వతంగా పరిష్కరించే ఉద్దేశంతో చేపట్టిన వంశధార, బహుద అనుసంధాన ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు.
6. ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చారు. నేరాలు పెంచారు. బీచ్ శాండ్, బాక్సైట్‌ను కొల్లగొట్టారు.
7. రుషికొండను బోడిగుండు చేశారు.
8. అంధ్ర యూనివర్శిటీ ప్రతిష్టను దిగజార్చారు.
9. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని, పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వలేదు.
10. రైల్వే జోన్, మెట్రో రైలు ప్రాజెక్టును గాలికొదిలేశారు.
11. కేంద్రం పంపిన ఉత్తరాంధ్ర ప్యాకేజీ నిధులు దారి మళ్లించారు.
12. భోగాపురం ఎయిర్ పోర్టు, ట్రైబల్ యూనివర్శిటీ ఎక్కడవేసిన గొంగళి అక్కడేఅన్న విధంగా ఉంది.
13. జీవో నెం.3 ద్వారా గిరిజన ప్రయోజనాలు దెబ్బ తీశారు.
14. రామతీర్థంలో శ్రీరాముని తల నరికేశారు.
15. ఉత్తరాంధ్ర తుఫానుకు గురైతే సీఎం విశాఖకు వచ్చి కూడా బాధితులను పరామర్శించలేదు. తగు సాయం చేయలేదు.
16. ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, లులూ, హెచ్ఎస్ బిసి వంటి సంస్థలను పొరుగురాష్ట్రాలకు తరిమేశారు.
17. రాజధాని కాకున్నా ప్రశాంతత వాతావరణం నెలకొంటే విశాఖకు పెట్టుబడులు వచ్చి నేడు దేశంలో పదవ నగరంగా అభివృద్ధి చెందేది. ఎ2 విజయసాయి లాంటి ఆర్థికఉగ్రవాదులు పాగా వేయడంతో అరాచకం పెరిగిపోయి ఇక్కడకు రావాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడే పరిస్థితులు కల్పించారు.
18. విశాఖ అస్తుల కబ్జా కోసం వైసీపీ రాబందులు విశాఖపై వాలి కుట్రలు చేస్తున్నారు. ఈ రాబందుల్ని కట్టడి చేసి ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది.
19. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ మూడు ముక్కల్ని వ్యతిరేకిస్తున్నాయి. ఊరంతా ఒకదారి అయితే ఉలిపి కట్టెది ఒక దారి అన్నట్లుగా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు.
20. వికేంద్రీకరణపై చిత్తశుద్ది ఉంటే పంచాయతీలు, పురపాలక సంస్థలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లు ఎందుకు దారి మళ్లించారు?
21. నిజమైన వికేంద్రీకరణ జరిగింది టీడీపీ పాలనలోనే. విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందింది చంద్రన్న పాలనలోనే.
22. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి చంద్రబాబు పాలనలో రూ.1600 కోట్లు ఖర్చు చేశారు. జగన్ రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు ఖర్చు చేసింది కేవలం రూ.500 కోట్లే.

## టీడీపీ హయాంలోనే అసలైన వికేంద్రీకరణ

**1.శ్రీకాకుళం:** ఐఐటీ- భావనపాడు ఓడరేవు, డయాలసిస్ కేంద్రం-వంశధార, బహుదా అనుసంధానం.

**2.విజయనగరం:** ట్రైబల్ యూనివర్శిటీ - మ్యూజిక్ అండ్ లలిత కళల అకాడమి - హార్టికల్చర్ కాలేజి - సెంచూరియన్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ - బోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం - తోటపల్లి రిజర్వాయర్ - పతంజలి ఫుడ్ పార్క్.

**3.విశాఖపట్నం:** ఐఐఎం - పెట్రోలియం యూనివర్శిటీ - ఐటీ కేంద్రం - మెట్ టెక్ జోన్ - లులూ, అదానీ, ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ - ఫిన్ టెక్ వ్యాలీ, మిలీనియం ఐటీ టవర్స్, క్లౌడ్ సిటీ ఏర్పాటు - 3 సార్లు సీఐఐ ఆధ్వర్యంలో పారిశ్రామిక సదస్సులు. 15.45 లక్షల పెట్టుబడులు, 33 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు.

# ఆప్తమిత్రునికి కన్నీటి వీడ్కోలు





## ములాయం అంత్యక్రియలకు చంద్రన్న

లక్నో: తన ఆప్తమిత్రుడు, యుపి మాజీ ముఖ్య మంత్రి ములాయం సింగ్ యాదవ్‌కు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కన్నీటి వీడ్కోలు పలికారు. ఉత్తరప్రదేశ్‌లోని సఫయ్‌లో జరిగిన ములా యం అంత్యక్రియలకు చంద్రబాబు నాయుడు హాజర య్యారు. అంతకుముందు ములా యంసింగ్ యాదవ్ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛాలను ఉంచి అశ్రునయ నాలతో నివాళులర్పించారు. ములాయం కుమారుడు అఖిలేష్ యాదవ్,ఇతర కుటుంబసభ్యులను చంద్ర బాబు పరామర్శించారు. ఎంపిలు గల్లా జయదేవ్, కన కమేడల రవీంద్రకుమార్,మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు తదితరులు చంద్రబాబు వెంట యుపి వెళ్లారు.

## 15న మేరీల్యాండ్ లో మినీ మహానాడు

మేరీల్యాండ్ (చైతన్యరథం), అక్టోబర్ 11: అధికార వికేంద్రీ కరణ, అభివృద్ధీకరణకు ఆద్యుడు ఎన్టీఆర్ అని ఎన్ఆర్ఐ టీడీపీ కోఆర్డి నేటర్ జయరాం కోమటి అన్నారు. ఈనెల 15న ఎన్ఆర్ఐ టిడిపి కోఆర్డి నేటర్ కోమటి జయరాం అధ్యక్షతన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా 6వ మినీమహా నాడు ఎన్ఆర్ఐ టిడిపి మేరీ ల్యాండ్ విభాగం వారి ఆధ్వర్యంలో జరుగు తుందని తెలిపారు. మేరీ ల్యాండ్‌లో ఉన్న తెలుగు దేశం పార్టీ సభ్యులంతా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నారు.




ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు వైవిబి రాజేంద్రప్రసాద్, మిర్చి యార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని, హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని, అమరావతి రైతుల పాదయాత్ర విజయవంతం కావాలని తీర్మానాలు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ క్షీణిస్తున్న శాంతిభద్రతలు, ఆగని వేధింపులు, అక్రమ అరెస్ట్‌లు, సభ్యత్వ నమోదు, పార్టీ సంస్థాగత నిర్మాణం అంశాలపై కూడా తీర్మానాలు ప్రవేశపెడతారు.

## ఎవరు ఫేకో తేల్చకుందాం రండి!

### మంత్రి కారుమూరికి ఆరుమిల్లి సవాల్

తణుకు (చైతన్యరథం), అక్టోబర్ 11: తణుకు నియోజకవర్గంలో కొనసాగుతున్న అమరావతి రైతుల మహాపాదయాత్రకు తణుకు టిడిపి ఇన్ చార్జి ఆరుమిల్లి రాధాకృష్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ఆవేదనతో అమరావతి రైతులు చేస్తున్న పాదయాత్రకు యువత, మహిళలు సంఘీభావం ప్రకటిస్తుంటే కేవలం వైసిపి మాత్రమే పాల్గొనడంలేదని అన్నారు. ఎన్నికలకు ముందుకు అమరావతిని అభివృద్ధి



చేస్తాం, ఇక్కడే ఇల్లు కట్టుకుంటున్నామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్... ఈరోజు రైతులను మోసం చేయడంతో విధిలేని పరిస్థితుల్లో రైతులు పాదయాత్ర చేస్తున్నారు. స్థానిక మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అధికారమదంతో ఒళ్లుబలిసి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. మహిళలు కాదు... భర్తలు రావాలంటున్నారు. ఫేక్ యాత్ర అంటూ అవాకులు, చెవాకులు పేలుతున్నారు. నువ్వు, మీ ముఖ్యమంత్రి, మీ ప్రభుత్వం, మీ పార్టీయే ఫేక్.. మీరంతా కలసి అమరావతి రైతుల ఉక్కు సంకల్పాన్ని ఏమి చేయలేరు. అమరావతిని ఇంచ్ కూడా కదల్చలేరు. అమరావతి రైతుల పాదయాత్రకు నియోజకవర్గప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కారుమూరికి ఇదే నా చాలెంజ్. నియోజకవర్గంలో అమరావతి రైతులు రేపటివరకు ఉంటారు. ఎవరు ఫేకో తేల్చుకుందాం రా. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు సమైక్యాంధ్ర అప్పుడు నువ్వు చేసింది ఫేక్ ఉద్యమం. వైజాగ్ లో బినామీ పేర్లతో భూములు కొనుక్కుని వాటి విలువ పెంచుకునేందుకు మూడుముక్కలాట ఆడుతున్నారు. అమరావతి రైతులను అన్యాయం చేసి రాష్ట్రప్రజల భవిష్యత్తును ఫణంగా పెడితే రాష్ట్రప్రజలు క్షమించరు. తణుకు నియోజకవర్గంలో ఎప్పుడు లేని విష సంస్కృతిని తీసుకొచ్చిన మీకు మంచి బుద్ధిప్రసాదించాలని వేంకటేశ్వరుని వేడుకుంటున్నట్లు ఆరుమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు.

# రూ.40 వేల కోట్ల విలువైన భూదోపిడీ చేసిన ఏ-2

**దమ్ముంటే సీబీఐతో విచారణ జరిపించండి ● అవినీతిని బయట పెట్టిన మీడియాపై అక్కసు**

**విజయసాయిని ఎవరో కొట్టరానిచోట కొట్టారు ● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు**

అమరావతి, అక్టోబరు 11 (చైతన్యరథం): అధికారం లేనప్పుడే అతితెలివితేటతో ప్రజల సొమ్ముని లూటీ చేసిన జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి ఇప్పుడు ఏమీఎరుగని ఉత్తములంటే ప్రజలెవరూ నమ్మేస్థితిలో లేరని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు చెప్పారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... విశాఖ కేంద్రంగా ఏ2, అతని పరివారం సాగించిన భూదోపిడీని టీడీపీ, మీడియా ఆధారాలతో ప్రజల ముందుంచినా సిగ్గులేకుండా విజయసాయి పత్తిత్తుకబుర్లు చెబుతున్నాడు. విజయసాయి దోపిడీ కోసమే జగన్‌రెడ్డి విశాఖ రాజధాని అన్నాడు. సహజవనరులతోపాటు, రాష్ట్రంలోని విలువైన ఖనిజ సంపద సహా దేన్నీ వదలకుండా తోడుదొంగలిద్దరూ మెక్కేస్తున్నారు. వారి దోపిడీని తెరమరుగు చేయడానికే మూడు రాజధానుల పేరుతో కుట్రపూరిత రాజకీయాలకు తెరలేపుతున్నారు. పూర్తిగా దోచేసి, విశాఖ నగరాన్ని చిక్కిశల్యం చేసేవరకు ఆ ఇద్దరూ నిద్రపోరు. స్వాహా చేసిన భూముల్ని గుట్టుచప్పుడు కాకుండా బరితెగించి మరీ కూతురు, అల్లుడి పేర్లతో పెట్టాడు. అడ్డగోలుగా బుకాయించి, మీడియా ముందు కట్టుకథలు చెప్పినంతమాత్రాన విజయసాయిరెడ్డి చేసిన భూదోపిడీ కనుమరుగవుతుందా? దోపిడీని బయటపెట్టిన మీడియాపై బురదజల్లినంత మాత్రానో, విలేకరుల్ని బెదిరించినంతమాత్రానో విజయసాయి పత్తిత్తుఅవ్వడు.తన కూతురు పుట్టకముందున్న అరబిందోఫార్మాకు ఎన్నడూలేనన్ని భూములు ఎలా వచ్చాయి? రుషికొండ, ఆ చుట్టుపక్కల ఉన్న భూములతోపాటు, పంచ గ్రామాల క్రమబద్ధీకరణ పేరుతో రూ.2,500 కోట్ల విలువైన భూముల్ని విజయసాయిరెడ్డి కాజేశాడు.భోగాపురం విమానాశ్రయం భూముల పేరుతో రూ.400 కోట్లు, హెటిరో సంస్థ పేరుతో రూ.400 కోట్ల విలువైన భూములు కాజేశాడు. ప్రేమ సమాజం స్వచ్ఛంద సంస్థకు చెందిన రూ.200 కోట్ల భూములు స్వాహా చేయడంతోపాటు, సీబీసీఈసీ చర్చి భూముల్ని దిగమింగి, బేపార్క్‌ను కూడా మింగేశాడు.



విజయసాయి ముసలోడు కాబట్టే, కొట్టేసిన అస్తుల్ని కూతురి పేరుమీద పెట్టాడు. 2022 మార్చి3న హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఏముందో ప్రభుత్వానికి తెలియదా? మూడు రాజధానులు పెట్టే హక్కు శాసన సభకు లేదని చెప్పలేదా?

హైదరాబాద్‌లో కూడా లేనివిధంగా కొట్టేసిన భూముల్ని విజయసాయిరెడ్డి 70శాతం బిల్డర్లకు, 30శాతం ఓనర్లకు అంటూ పంపకాలు జరపలేదా? గోపీనాథ్‌రెడ్డి ఎవరో, అతని సంస్థలో ఎవరు డైరెక్టర్లో విజయసాయికి తెలియదా?భూములు దోచేశాడనే విజయసాయిని తాడేపల్లి నుంచి ఫుట్‌బాల్ లా ఈడ్చితన్నారు. ప్రజాక్షేత్రంలో విజయసాయి, వైసీపీ ప్రభుత్వ అవినీతి, భూదోపిడీ బట్టబయలైంది. ప్రజలకు తెలిస్తే తమను ఎక్కడ పరుగులు పెట్టిస్తారోనన్న భయంతోనే బుకాయింపులు,బుజ్జగింపుల పర్వం మొదలెట్టారు. ఆ కోవలోనే మూడు రాజధానులంటూ ఉత్తరాంధ్ర వాసుల్ని రెచ్చగొడుతున్నారు.

## మంత్రి అమర్నాథ్ ఇప్పుడు నోరెత్తడే?

గతంలో దసపల్లా భూములపై సీబీఐ విచారణ కోరాలన్న మంత్రి అమర్నాథ్, ఇప్పుడు విజయసాయి కబ్జాలపై నోరెత్తడేం? రూ.1500 కోట్ల విలువైన దసపల్లా భూముల రక్షణకు టీడీపీ ప్రభుత్వంలో దీక్షలు చేసిన మంత్రి అమర్నాథ్ ఇప్పుడేమో ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తానంటూ ఏ2 దోపిడీకి సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. టీడీపీ ప్రభుత్వంలో ఈగ వాలకుండా కాపాడిన భూముల్ని మూడున్నరేళ్లలోనే లూటీ చేశారు. మంత్రులు అమర్నాథ్, బొత్స,సీదిరి అప్పలరాజు, ధర్మానలకు నీతినిజాయితీ ఉంటే విశాఖ, ఉత్తరాంధ్రలో సాగిన విజయసాయిరెడ్డి భూదోపిడీపై తేల్చాలి. దానిపై మాట్లాడే ధైర్యం లేదుగానీ, తామేదో రాష్ట్రాన్ని, ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తున్నట్లు ప్రజల్ని మోసగించాలని చూస్తున్నారు. 40వేలకోట్ల భూములు కొట్టేసింది కాక, తగుదనమ్మా అంటూ తప్పించుకోవాలని చూస్తారా? ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టకుండా జగన్‌రెడ్డి ఇప్పటికైనా ప్రభుత్వ భూములు కాపాడి, తన పార్టీలోని దోషుల్ని శిక్షించాలి. విశాఖ సహా, ఉత్తరాంధ్రలో సాగిన దోపిడీలో ముఖ్యమంత్రికి ఎంత వాటా అందిందో తెలియదు. భూదోపిడీపై వేసిన సిట్ దర్యాప్తు ఏమైంది? సదరు నివేదికను ఎందుకు బయట పెట్టడంలేదు?విజయసాయి విశాఖ ఇన్‌ఛార్జ్‌గా వెళ్లాక కనీవినీ ఎరుగని విధంగా 70వేల రిజిస్ట్రేషన్లు జరిగాయి. అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని కారుకూతలు కూసినవారు ఇంకెన్నాళ్లు బోగస్ కబుర్లు చెబుతారు?

భవిష్యత్‌లో కృష్ణ జన్మస్థానానికి వెళ్లకతప్పదు అవినీతిపరులు పత్రికలు, ఛానెళ్లు పెట్టడంలో ఆశ్చర్యమేముంది?విజయసాయి లాంటి అవినీతిపరులు టీవీ ఛానెళ్లు పెట్టడం, పత్రికలు పెట్టడంలో ఆశ్చర్యంలేదు. జగన్ రెడ్డి సొంత మీడియా ఉండగా, మరో మీడియా ఏర్పాటు చేయాలన్న ఆలోచన విజయసాయికి వచ్చిందంటే ఆయన్ని ఎవరో కొట్టరానిచోట కొట్టారనిపిస్తోంది. జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి ఏ పదవులు లేనప్పుడే జైల్లో ఉన్నారు.ఇప్పుడు అధికారంలో ఉన్నందున అదీ, ఇదీ అని లేకుండా ఏదైనా చేయగలరు.ఒక్కఛాన్స్ అని అడిగినందుకు నమ్మిన ప్రజలకు ఇప్పుడు చుక్కలు కనిపిస్తున్నాయి. అధికారం అండతో, అహంకారంతో రెచ్చిపోతూ ఇప్పుడు చేస్తున్న దోపిడీకి కూడా ఏ1, ఏ2, మరికొందరు ప్రబుద్ధులు భవిష్యత్‌లో కృష్ణ జన్మస్థానానికి వెళ్లకతప్పదని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఇక్బాల్ ఆదేశించకుండా రామకృష్ణారెడ్డి హత్య సాధ్యమా?

- **ఆ హత్య సూత్రదారి ఎమ్మెల్సీపై కేసు ఎందుకు పెట్టలేదు?**
- **భాధిత మహిళలపై మంత్రి పెద్దిరెడ్డి దురుసు ప్రవర్తన**
- **మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

అనంతపురం,అక్టోబరు11(చైతన్యరథం): హిందూపురం నియోజకవర్గంలో విద్యాధికుడైన వైసీపీ నేత చెవులూరు రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్సీ ఇక్బాల్ ఆదేశించకుండా ఆయన పీఏ హత్య చేయించడం సాధ్యమా అని మాజీమంత్రి పల్లె రగునాధరెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ పీఏ ఆధ్వర్యంలో అమానుషంగా హత్య చేశారని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇక్బాల్‌పై ఎందుకు కేసు పెట్టలేదని అడిగారు. బాధిత కుటుంబానికి చెందిన మహిళలపై మంత్రి రామచంద్రారెడ్డి దురుసుగా ప్రవర్తించడం నేరస్తులకు కొమ్ముకాయడం కాదా అని ప్రశ్నించారు. హత్యకు సూత్రధారులపై కేసు



నమోదు చేయకుండా, వారిని అరెస్టు చేయకుండా పరామర్శలు చేయడం ముసలి కన్నీరుగా పేర్కొన్నారు.ఎమ్మెల్సీ అనంతబాబు తనడ్రైవర్‌ని హత్యచేసి డోర్ డెలివరీ చేశారని, మరో ఎమ్మెల్సీ ఇక్బాల్ ముఠా తమ పార్టీ నేతనే హత్య చేసిందన్నారు. అలాగే, విజయవాడలో తమ పార్టీ వారినే వైసీపీ నేతలు హత్య చేసినట్లు తెలిపారు. వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితులైన శివశంకర్‌రెడ్డి, ఉమాశంకర్‌రెడ్డిలకు సుప్రీంకోర్టులో కపిల్ సిబాల్ లాంటి కోట్లు తీసుకునే న్యాయవాదులను పెట్టుకునే స్థోమతఉందా అని ప్రశ్నించారు. మరి ఆ డబ్బు ఎవరిచ్చారనేది బహిరంగ రహస్యమేనన్నారు. డ్రైవర్ దస్తగిరి తనకు రక్షణలేదని ఎస్పీకి నివేదించే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో నేరస్తులు ఎలా పేట్రేగిపోతున్నారో,శాంతభద్రతలు ఎలా మంటగలిసిపోతున్నాయో ఇంతకన్నా ఏం సాక్ష్యం కావాలని పల్లె రఘునాథ్‌రెడ్డి అడిగారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న ప్రభుత్వం

- రైతుల పాదయాత్రపై దండయాత్ర దుర్మార్గం
- ఉత్తరాంధ్ర ప్రజలు సంయమనం కోల్పోవద్దు
- జగన్‌రెడ్డి రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు ఏం సాధించాడు?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కళా వెంకట్రావు

అమరావతి, అక్టోబరు 11 (చైతన్యరథం): జగన్‌రెడ్డి, ఆయన మంత్రులు పనిగట్టుకొని మరీ ఉత్తరాంధ్రవాసుల్ని అమరావతి రైతులపైకి ఉసిగొల్పుతున్నారని తెలుగుదేశంపార్టీ బ్యూరోసభ్యులు కళా వెంకట్రావు మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... హైకోర్టు అనుమతితో సాగుతున్న రైతుల యాత్రను అడ్డుకోవడం కోర్టు ధిక్కారం అవుతుంది. మంత్రులు ధర్మాన, బొత్స, అమర్నాథ్‌తోపాటు మరి కొందరు పదవుల కోసం దిగజారి మాట్లాడుతున్నారు. రైతుల పాదయాత్రపై వైసీపీ దండయాత్ర దుర్మార్గం. ముఖ్యమంత్రి దర్శకత్వంలో ప్రాంతీయ విద్వేషాలురేపి, కుల, మత చిచ్చు పెట్టడానికే మంత్రులు రైతుల పాదయాత్రపై మాట్లాడుతున్నారు. ఉత్తరాంధ్రలోని 6 గిరిజన నియోజకవర్గాలకు జగన్‌రెడ్డి తనహయాంలో ఏం చేశాడో చెప్పాలి. ఆఖరికి కేంద్రం నుంచి ఆ ప్రాంతానికి రావలసిన నిధుల్ని కూడా రాబట్టలేక చేతులెత్తేశాడు. టీడీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తరాంధ్రకు ఎన్ని నిధులువచ్చాయో, ఇప్పుడెన్ని వచ్చాయో చెప్పగలరా? ఐటీడీఏలకు ఇచ్చిన నిధులెన్ని, గిరిజన విశ్వవిద్యాలయం కోసం ఏం ఒరగబెట్టారో చెప్పాలి. పెయిడ్ ఆర్టిస్టలతో గర్జనలు, ఉద్యమాలు చేసి, రాష్ట్రాన్ని వల్లకాడు చేయాలని చూస్తున్నారు. 23మంది ఎంపీలతో కేంద్రంతో దోస్తీచేస్తూ జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రకు ఏం సాధించాడు? విశాఖపట్నంలోని ప్రభుత్వ భూములు, ఆస్తుల్ని అప్పుల కోసం తనఖా పెట్టారు.



## అధమ స్థితికి దిగజారిన జగన్ ప్రభుత్వం

అప్పుల కోసం దేశంలో ఏ ప్రభుత్వం దిగజారనంతగా జగన్ ప్రభుత్వం అధమస్థితికి దిగ జారింది. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులకు మూడేళ్లలో ఎన్ని నిధులు ఖర్చుపెట్టారు? మూడు జిల్లాల్లోని అధికారుల జీతభత్యాలకు కూడా సరిపోని నిధులు మూడేళ్లలో జగన్‌రెడ్డి విదిల్చాడు. భావనపాడు పోర్టు ఏమైందో ప్రజలకు చెప్పండి. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం సంగతేంటి? ఎలాంటి లాలూచీలతో కేంద్రం నుంచి ఏం సాధించలేకపోతున్నారో చెప్పండి. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఏంచేశారు? ప్రైవేటీకరణను ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు? కేంద్రం ఇస్తుందన్న రైల్వేజోన్ సాధనకు మూడున్నరేళ్లలో ఏంచేశారు? హై కోర్ట్ అనుమతితో జరుగుతున్న పాదయాత్రపై మంత్రుల్ని ఉసిగొల్పడం కోర్టు ధిక్కారం కాదా? శాఖలు మారుస్తాను, పీకేస్తానని ముఖ్యమంత్రి బెదిరించాకే మంత్రులు రైతుల పాదయాత్రపై పడ్డారు. మంత్రుల వ్యాఖ్యలపై ఉత్తరాంధ్ర ప్రజలంతా సంయమనంతో ఆలోచించాలి. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, ఉత్తుత్తి పథకాలతో ఊదరగొడుతున్నారని ప్రజలకు అర్థమైంది. వారిని దారి మళ్లించడానికే జగన్‌రెడ్డి అండ్ కో పాదయాత్రపై విషం చిమ్ముతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలు తెలియకూడదనే మంత్రులు అమరావతి యాత్రపై పడ్డారు. మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, అమర్నాథ్ తోపాటు రోజుకో మంత్రి దండయాత్రకు వస్తున్నారు. మూడు రాజధానుల పేరు చెప్పి మూడేళ్లయినా,ఎక్కడైనా జగన్ అండ్ కో ఏమైనా అభివృద్ధిచేశారా? న్యాయంగా సాగుతున్న రైతుల పాదయాత్రపై విరుచుకు పడుతున్న మంత్రులు, జగన్‌రెడ్డి పాలనలో ఉత్తరాంధ్రకు ఏం ఒరిగిందో చెప్పాలి. ఉత్తరాంధ్రలో లక్ష ఎకరాలు కొన్నారన్న సమాచారంపై ప్రభుత్వ పెద్దలు ఎందుకు స్పందించరు? వైసీపీ ఎమ్మెల్యేలు,మంత్రులు,ఎంపీలు వారి బినామీలు, అనుచరులకింద ఎన్నిభూములున్నాయో తేల్చే ధైర్యం ప్రభుత్వానికి ఉందాఅని కళావెంకట్రావు ప్రశ్నించారు.

## ఉత్తరాంధ్రకు మూడున్నరేళ్లలో ఏంచేశారో చెప్పండి: కొల్లు రవీంద్ర



మచిలీపట్నం, అక్టోబరు 11 (చైతన్యరథం): అమరావతి రాజధానిపై ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ముందు ఒక మాట చెప్పారు, రాజధాని అమరావతిలోనే ఉంటుందని అన్నారు. అమరావతిలోనే ఇల్లు కంటుకున్నానని చెప్పారు. ఇన్ని మాటలు మాట్లాడి ఈవాళ ఏరకంగా బొంకుతున్నారు. ఉత్తరాంధ్రకు మూడున్నరేళ్లలో ఏంచేశారో చెప్పండి. అమరావతి రాజధాని కోసం 34వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు పాదయాత్ర చేస్తుంటే వైసిపి మంత్రులు, నాయకులు, జగన్మోహన్‌రెడ్డి తొత్తులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రూపాయి తీసుకోకుండా వారిచ్చిన భూమిలో కేవలం 25శాతం మాత్రమే తీసుకొని ఈ రాష్ట్రం కోసం, భవిష్యత్ తరాలకోసం అమరావతి రైతులు భూములు త్యాగం చేశారు. జగన్మోహన్ రెడ్డి మూడుముక్కలాట కారణంగా వారంతా రోడ్డునపడితే ఈ జిల్లాలో పుట్టిన వ్యక్తులు, కొడాలి నాని లాంటి విశ్వాసం లేని కుక్కలు రైతులపై విషం చిమ్ముతుంటే బాధకలుగుతోంది. కొడాలి నాని తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకం. విశాఖలో జగన్ అండ్ కో వేలకోట్లు దోచుకుంటూ రాష్ట్రాన్ని అధోగతి పాలుజేస్తుంటే... కొడాలి, జోగి రమేష్ లాంటి కుక్కలు అయనకు రక్షణకవచంగా నిలుస్తున్నారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య. ఈ రోజు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేవిధంగా వ్యవహరిస్తున్నారు. చుట్టుపక్కల రాష్ట్రాలకు రాజధానులు ఉన్నాయి, ఎపి దిక్కులేని రాష్ట్రంగా మారిపోయింది. ఈరోజు హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా రాజధానిపై నిర్ణయాధికారం రాష్ట్రాలకు లేదని చెబుతున్నాయి. రాజధాని నిర్ణయం ఎప్పుడో జరిగిపోయింది... మాస్టర్ ప్లాన్ కూడా తయారైంది. చక్కటి రాజధాని నిర్మించుకోవచ్చని నిర్మించుకోవచ్చని చెబితే జగన్ వ్యక్తిగత స్వార్థంతో ప్రాంతాలమధ్య చిచ్చుపెడుతూ అధికార వికేంద్రీకరణ జపం చేస్తున్నారు. అధికార వికేంద్రీకరణ వల్ల అభివృద్ధి జరగదు. అభివృద్ధి వికేంద్రీకరణ చేయాలి. అక్కడ కావాల్సిన పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇవన్నీ మాట్లాడకుండా కొడాలి, జోగి రమేష్ లాంటి విశ్వాస ఘాతకులు నోటికొచ్చినట్లు మాట్లాడటం దురదృష్టకరం.

## సిటింగ్ జడ్జితో విచారణ జరిపించండి

**మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు**



దసపల్లా భూముల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖలో రూ.40 వేల కోట్ల విలువైన ఆస్తుల దోపిడీ జరిగింది. ఎంపీ విజయసాయిరెడ్డి ఒక్కరే రూ.5 వేల కోట్ల భూములు కొట్టేశారు, పూర్తిస్థాయి విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకొస్తాయి.

### దోపిడీ నుంచి దృష్టిమళ్లించేందుకు

## ప్రాంతాల మధ్య చిచ్చు

**ఎంపి రామ్మోహన్ నాయుడు**



ఏ-2 గారూ.. మీ అవినీతి పనులకు మీడియాను నిందించకండి. ఉత్తరాంధ్రలో మీ భూదందా కథనాలు ఆంగ్ల పత్రికల్లోనూ వచ్చాయి. అడ్డగోలు దోపిడీ నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రాంతాల మధ్య విభేదాల సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఉత్తరాంధ్ర సంపద దోచుకోవడమే మూడు రాజధానుల వెనుక అసలు ఉద్దేశం.

# ఒక వ్యవస్థపై మరో వ్యవస్థ దాడి మంచిది కాదు

- 3 రాజధానుల గర్జన కోర్టు తీర్పును ధిక్కరించడమే
- రాజధానిని మార్చే అధికారం శాసనసభకు లేదు
- ప్రభుత్వమే ప్రాంతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడితే సివిల్ వారే!
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య హెచ్చరిక




అమరావతి, అక్టోబరు 11(చైతన్యరథం): ఒక వ్యవస్థపై మరో వ్యవస్థ దాడిచేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య పేర్కొన్నారు. మూడు రాజధానులకు మద్దతుగా గర్జనలు నిర్వహించడమంటే కోర్టు తీర్పులను ధిక్కరించడమేనని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. రాజధాని రైతుల మహాపాదయాత్రకు సాక్షాత్తు హైకోర్టే అనుమతించిందని గుర్తు చేశారు. న్యాయవ్యవస్థ అంగీకారంతో శాంతియుతంగా పాదయాత్ర చేసుకుంటున్న రైతులను ఇబ్బందులకు గురిచేయడం ఆ వ్యవస్థను కించపరచడమేనన్నారు. అమరావతి రైతులకు వ్యతిరేకంగా, మూడు రాజధానులకు మద్దతుగా ఘర్జనలు నిర్వహించడమంటే న్యాయవ్యవస్థకు విరుద్ధంగా వ్యవహరించడమేనన్నారు. ఇది ఒక వ్యవస్థపై మరో వ్యవస్థ దాడి చేయడమేనని, రాజ్యాంగాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు.

### రాజధానిని మార్చే అధికారం శాసనసభకు లేదు

రాజధానిని మార్చే అధికారం శాసనసభకు లేదని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి, జస్టిస్ డీవీఎస్ ఎస్ సోమయాజుల ఉన్నత ధర్మాసనం మార్చి 3, 2022న 307 పేజీల చరిత్రాత్మక తీర్పు ఇచ్చిందని వివరించారు. పేరా 17, 492, 493లలో రాజధానిని మార్చే అధికారం శాసనసభకు లేదని స్పష్టంచేసినట్లు తెలిపారు. అంతేకాకుండా, రాజధానిలో భాగాలైన లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ విభాగాలను మార్చే అధికారం కూడా శాసనసభకు లేదని మంగళసింగ్ వర్సెస్‌యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో అత్యున్నత ధర్మాసనం తీర్పునిచ్చిందన్నారు. రాజధాని అంశం న్యాయవ్యవస్థలో ఉన్నప్పుడు కోర్టులే నిర్ణయం తీసుకుంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర హైకోర్టు తీర్పుపై ప్రభుత్వానికి ఇబ్బంది ఉంటే సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవాలని సూచించారు.

### రైతులను టార్గెట్ చేయడం మంచిదికాదు

ప్రజాక్షేత్రంలో శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులను టార్గెట్ చేసి పోటీ సభలు, ఘర్జనలు నిర్వహించడం సమంజసం కాదని హితవుపలికారు. రెండు వర్గాల, రెండు ప్రాంతాల మధ్య ప్రభుత్వమే వైషమ్యాలను రేకెత్తించడం సరైన పద్దతి కాదన్నారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రే వీటిని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. పాదయాత్ర చేస్తున్న మహిళలను మంత్రులు అనుచితంగా మాట్లాడుతూ మొగుళ్లమాట వినడం లేదని, పెళ్లాలను రోడ్లపై వదిలేశారని మాట్లాడుతుంటే జగన్‌రెడ్డి సమర్థిస్తున్నారని దుయ్యబట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించేలా ప్రభుత్వ వ్యవహరిస్తే సివిల్ వార్‌కి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికైనా మనసు మార్చుకుని ప్రభుత్వం ప్రాంతీయ వైషమ్యాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవుపలికారు. న్యాయవ్యవస్థను గౌరవించి రాజధానిపై ప్రభుత్వానికి సమస్య ఉంటే కోర్టులలో తేల్చుకోవాలని వర్ల రామయ్య సూచించారు.

# అభివృద్ధి వికేంద్రీకరణ అంటే అక్రమార్జన కాదు

## ఎంపీ పదవితో ప్రజల సొమ్ము దోచుకున్న భరత్ రామ్ ❑ జగన్‌రెడ్డి మెప్పు కోసం వ్యక్తిగత విమర్శలు తగదు

## ఆవ భూములపై మాట్లాడే ధైర్యం భరత్‌రామ్‌కి ఉందా? ❑ మాజీ మంత్రి కె.ఎస్.జవహర్



అమరావతి, అక్టోబరు 11 (చైతన్యరథం): జగన్‌రెడ్డి మెప్పుకోసమో, తాడేపల్లి పెద్దల కరుణ కోసమో పిల్ల మనస్తత్వంతో ఎంపీ భరత్ రామ్ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ హితవు పలికారు. మంగళవారం ఆయన జూమ్ ద్వారా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... కోతికి కొబ్బరి చిప్పలా భరత్‌రామ్‌కి ఎంపీ పదవి దొరికింది. దాన్ని అడ్డుపెట్టుకొని సంపద పోగేసుకోవడమే గానీ, ప్రజా సమస్యలు, అభివృద్ధిపై ఆయనకు ఏమాత్రం అవగాహన లేదు. ఆవ భూముల్లో జరిగిన అక్రమార్జన గురించి భరత్ బయటకు చెప్పగలడా? ఆవ భూముల్లో దోచుకున్నదెంత? తన పార్టీ వారితో ఆయనకు రావాల్సిన వాటాలు తేలాయా? ఆ భూముల్లో ఇళ్ల నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తున్నారో ఎంపీ చెప్పాలి. భరత్‌రామ్ ఎంపీగా రాజ మహేంద్రవరానికి ఏంచేశాడో చెప్పగలడా? పబ్లిసిటీ స్టంట్ కోసమే భరత్ రామ్ ప్రజల్లోకి వస్తాడు. తన పార్టీ ఎంపీ అయిన రఘురామరాజుపై ఫిర్యాదులు చేయడంలో చూపుతున్నశ్రద్ధలో సగమైనా తన నియోజకవర్గ సమస్యలపై చూపితే బాగుండేది. ఉభయగోదావరి జిల్లాలకు ఈప్రభుత్వం, ముఖ్యమంత్రి ఈ మూడున్నరేళ్లలో ఏంచేశారో భరత్ చెప్పగలడా? కొవ్వూరు నియోజకవర్గంలో జరిగే ఇసుక దోపిడీపై భరత్ ఎందుకు మాట్లాడడు? అమరావతి రైతులకు నిరసనగా నల్లబెలూన్లు ఎగరేస్తే గొప్పనాయకులు కారని వైసీపీ ప్రజాప్రతినిధులు తెలుసుకోవాలి. హైదరాబాద్ గురించి మాట్లాడే వైసీపీ నేతలంతా ఆ నగరం ఒక్కరోజులోనే అభివృద్ధి చెందలేదని ఎందుకు తెలుసుకోలేకపోతున్నారు. అమరావతి అభివృద్ధి చెందితే రాష్ట్రం మొత్తం వృద్ధిలోకి వస్తుందన్న విషయం వైసీపీ వారికి తప్ప, ప్రజలందరికీ తెలుసు. ఆదానీకి పోర్టులు కట్టబెట్టడం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించడం అభివృద్ధి వికేంద్రీకరణ అవుతుందా? భరత్ రామ్ ఏమీ తెలియని పసికూన.. ఏదో గాలిలో గెలిచి, కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లుగా మాట్లాడుతున్నాడు.

### అభివృద్ధి వికేంద్రీకరణ చేసిన చంద్రబాబు

అభివృద్ధి వికేంద్రీకరణ చేసింది చంద్రబాబు అని తెలుగువారికి బాగాతెలుసు. చంద్రబాబు, టీడీపీనేతలపై అవాకులు, చవాకులు పేలితే భరత్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడానికి వెనుకాడం. భరత్‌రామ్‌పై గోపాలపురం, కొవ్వూరుతోపాటు తన నియోజకవర్గ పరిధిలో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఇవేవీ తెలుసుకోకుండా తాడేపల్లి పెద్దల మెప్పుకోసం పెద్దపెద్ద మాటలు మాట్లాడినంత మాత్రాన భరత్ పెద్దవాడు కాలేడు. ముందు వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు అభివృద్ధి వికేంద్రీకరణకు, పరిపాలనా వికేంద్రీకరణకు తేడా తెలుసుకుంటే మంచిదని జవహర్ సలహా ఇచ్చారు.

# దళితులను ఉన్నత విద్యకు దూరంచేయడమే జగన్ లక్ష్యం

- ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ఒక్క పథకాన్నైనా తీసుకొచ్చాడా?
- 26 పథకాలను రద్దు చేసి, దళితులను అణచివేస్తున్న జగన్
- చిడతలు వాయిస్తున్న దళిత మంత్రులు
- దేశంలోనే అతిపెద్ద స్కామ్ 'నాడు-నేడు'
- మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ



అమరావతి, అక్టోబరు 11(చైతన్యరథం): దళిత, గిరిజన విద్యార్థుల కోసం టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ని రద్దు చేస్తూ జగన్ ప్రభుత్వ తీసుకొచ్చిన జీవో నెం.19ని హైకోర్టు రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు చెప్పారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయన మాటలు యథాతథంగా... దళిత విద్యార్థులను ఉన్నత విద్యకు దూరంచేయడమే జగన్ లక్ష్యం. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి, వారితలలపై ఎక్కి వారినే పాతాళంలోకి తొక్కేస్తున్నాడు. కార్పొరేట్ విద్య ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందని ద్రాక్షలా ఉండేదని, దాన్ని వారికి చేరువ చేయడం కోసమే తమ ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తో పాటు అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన వంటి అనేక పథకాలు అమలుచేసింది. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ వారినెత్తిమీద ఎక్కి తొక్కుతున్నాడు. జగన్ ప్రభుత్వంలో ఎక్కువగా దగాపడినవారు దళితులే. పదో తరగతి తరువాత ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇతరత్రా సౌకర్యాలు ఉచితంగా లభించేవి. నేరుగా కేంద్ర ప్రభుత్వం నుంచే స్కాలర్ షిప్‌లు,మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఇతరత్రా చార్జీలు అందేవి. పథకాల పేరుతో అవన్నీ రద్దు చేసిన వారి హక్కులు హరించడం ఎంత వరకు సబబో దళిత మంత్రులు సమాధానం చెప్పాలి. దళిత విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ సాయానికి కోతపెట్టి,ఉద్దేశపూర్వకంగానే వారిపై కక్షతో వ్యవహరిస్తున్నాడు. దళితులకు ఏం చేశాడో ముఖ్యమంత్రి చెప్పగలడా?

## దళితులకు ఏం చేశాడో చెప్పాలి

జగన్ రెడ్డి అమ్మఒడి, ఆసరా పథకాలు అందరితో పాటే దళితులకు అమలు చేస్తున్నాడు తప్ప, ప్రత్యేకంగా వారికేం చేశాడో చెప్పాలి. వారికి చేసే సాయం శూన్యం. గతంలో కుటుంబంలో ఎందరు విద్యార్థులుంటే అందరికీ ప్రభుత్వసాయం అందేది. ఇప్పుడేమో అమ్మఒడి కింద ఇచ్చేఅరకొర సాయం కుటుంబంలో ఒక్కరికే వస్తోంది. దళితమంత్రులు ముఖ్యమంత్రిని పొగుడుతూ చిడతలు వాయిస్తున్నారు తప్ప, తమ వర్గాలకు జరిగే అన్యాయంపై స్పందించరు. అమల్లోలేని అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన పథకానికి తనపేరు పెట్టుకున్నాడు. జగన్ అనాలోచిత నిర్ణయాలు, మరీ ముఖ్యంగా పాఠశాలల మూసివేత, ఫీజు రీయింబర్స్ మెంట్ రద్దుతో ఎక్కువగా నష్టపోయింది దళితులే. వసతిదీవెన, విద్యాదీవెన అని పేర్లు మార్చి దళిత విద్యార్థుల్ని మోసగిస్తున్నాడు. అంబేద్కర్ స్టడీ సర్కిళ్లను మూసేశాడు. దళితులు, గిరిజనులకు సంబంధించి గత ప్రభుత్వంలో అమలైన 26 పథకాలను నిర్దాక్షిణ్యంగా తొలగించిన దళిత ద్రోహిగా జగన్‌రెడ్డి నిలిచిపోతాడు. 2022-23 విద్యాసంవత్సరంలో 3.5 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారన్న నివేదికలపై ముఖ్యమంత్రి ఏం చెబుతారు? నాణ్యమైన విద్య ప్రభుత్వపాఠశాలల్లో లభిస్తే, ఎక్కువ ఖర్చుతో కూడిన ప్రైవేట్ పాఠశాలలకు ఎందుకు వెళతారు? అధికారంలోకి రాకముందు జగన్‌రెడ్డి కే.జీ. నుంచి పీ.జీ వరకు ఉచిత విద్య అన్నాడు. ఇప్పుడేమో ఎయిడెడ్ కళాశాలల్లో పీ.జీ.చదివే వారికి స్కాలర్ షిప్‌లు రద్దుచేశాడు. స్కాలర్ షిప్‌లపై ఆధారపడి విద్యాభ్యాసంచేసేది ఎక్కువగా దళితులు, గిరిజనులే. మెస్ బిల్లు 6 ఏళ్ల క్రితం ఎంతుందో ఇప్పుడు కూడా అదే ఇస్తున్నారు. దళిత సోదరులు, దళిత సంఘాలు జగన్‌రెడ్డి చేస్తున్న అన్యాయంపై ఎందుకు నోరెత్తడంలేదు.

తప్పుడు నిర్ణయాలు, అసమర్థ పాలనతో నిత్యం న్యాయస్థానాలతో చీవాట్లు తింటున్నా, జగన్‌రెడ్డిలో, అయన ప్రభుత్వంలో మార్పురావడంలేదు. దళిత, గిరిజనులకు అన్యాయంచేస్తున్న జగన్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయని ఆనందబాబు హెచ్చరించారు.

## నాడు-నేడు దేశంలోనే అతిపెద్ద స్కామ్ : ఏఎస్ రామకృష్ణ

జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం విద్యావ్యవస్థపై, ఉపాధ్యాయులపై పగబట్టిందని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మండిపడ్డారు. అమరావతిని, పోలవరాన్ని నాశనంచేద్దాం... రైతుల పాదయాత్రను అడ్డుకుందా మనే పిచ్చిపిచ్చి ఆలోచనలు తప్ప, రాష్ట్ర బాగు, ప్రజల క్షేమం ప్రభుత్వానికి పట్టడంలేదు. జగన్ పాలనలో బడిముఖం చూడని విద్యార్థుల లెక్క ప్రభుత్వం వద్ద ఉందా? అధికారులుపైకి చెప్పే లెక్కలు కాదు, దాదాపు 5లక్షల పైచిలుకు డ్రాపౌట్స్ ఉన్నాయి. మూడున్నరేళ్లలో విద్యారంగాన్ని సర్వనాశనం చేశాడు. పాఠశాల విద్యశాఖ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ పొంతనలేని ప్రకటనలిస్తున్నారు. పిల్లల పుట్టుకకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుకి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. విద్యార్థులు పోలోమంటూ ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారని నిన్నటివరకు మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వాధికారులు జబ్బలు చరిచారు. గతంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వస్తే, ఇప్పుడు పరిస్థితి రివర్స్. అమ్మఒడి పథకాన్ని 43 లక్షలమంది విద్యార్థులకు ఇస్తున్నామని, ప్రతి బిడ్డకు ఇస్తున్నారని గతంలో జగన్ సతీమణి భారతి చెప్పారు. ప్రభుత్వ లెక్కలేమో కేవలం 13లక్షల మందికి మాత్రమే అంటున్నాయి.

## దేశంలోనే అతిపెద్ద స్కామ్ 'నాడు - నేడు'

విద్యార్థుల చదువులతో వ్యాపారంచేసే స్థితికి ప్రభుత్వం దిగజారింది. ప్రభుత్వమిచ్చిన బ్యాగ్, యూనిఫామ్ వారానికే చిరిగిపోయాయి. అదో పెద్దస్కామ్. విచారణ జరిపితే దేశంలోనే అతిపెద్ద స్కామ్‌గా 'నాడు-నేడు' నిలుస్తుంది. భవన నిర్మాణంలో వాడే వస్తువుల సరఫరాను తాడేపల్లి ఆదేశాల ప్రకారం నచ్చినవారికి అప్పగించారు. ప్రధానోపాధ్యాయులు గోడలకు నీళ్లు కొట్టి,నేలపై బండలు వేయాలా?ఏమిటీ దుస్థితి? జగన్ నిర్వాకంతో కరోనా వేళ 54మంది ప్రధానోపాధ్యాయులు, 1200 మంది టీచర్లు చనిపోయారు. పీఆర్సీ ఉద్యమం చేశారన్న అక్కసుతో ఉపాధ్యాయుల్ని మానసికంగా వేధిస్తున్నారు.

ఉపాధ్యాయులపై తెలం గాణ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు నూటికి నూరుశాతం నిజం. ఉపాధ్యాయుల ఫిట్‌మెంట్‌లో 43.23శాతంలో గతంలోనే 43 శాతం చంద్రబాబు ఇచ్చారు. జగన్‌రెడ్డి ఇచ్చింది కేవలం 23 శాతమే. చంద్రబాబు గతంలో ఇచ్చిన దానిలో జగన్‌రెడ్డి సగం కూడా ఇవ్వ లేదు. మూడున్నరేళ్లలో ఒక్క ఉపాధ్యాయుడిని నియమించారా? మెగా డీఎస్సీ, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయి. బైజూస్ అనే ట్యూషన్ సంస్థతో ఒప్పందం చేసుకోవడానికి జగన్ దావోస్ వరకు వెళ్లాలా? ల్యాప్ ట్యాప్‌ల పంపిణీలో వాటాలు లేకుండానే ఒప్పందాలు జరిగాయా? ఏపీ విద్యావ్యవస్థ అంతా గజిబిజి గందరగోళంగా తయారైంది. విద్యారంగాన్ని నిర్లక్ష్యంచేసి, ఉపాధ్యా యుల్ని వేధింపులకు గురిచేస్తే, అంతిమంగా నష్టపో యేది పేద ప్రజలు, వారి పిల్లలే. జీవో నెం.117 తీసు కొచ్చిన జగన్‌రెడ్డి విద్యా వ్యవస్థను సర్వనాశనం చేయడమే కాక, ఉపాధ్యాయులపై పనిభారం పెంచాడు. ఆఖరికి ప్రైవేట్ పాఠశాలలకు పుస్తకాలు కూడా తామే సరఫరా చేస్తామనే దుస్థితికి ప్రభుత్వం వచ్చిందని రామకృష్ణ వాపోయారు.

# మహాపాదయాత్ర భగ్నానికి మంత్రి కారుమూరి కుట్ర!

## పాదయాత్రమార్గంలో పేటిఎం బ్యాచ్ తో నినాదాలు ● మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన రాజధాని రైతులు






(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తణుకు)

అమరావతి నుంచి అరసవిల్లి వరకు మొదలైన రాజధాని రైతుల మహా పాదయాత్రను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నేతృత్వంలో కుట్రలు ఆరంభమయ్యాయి.రైతుల పాదయాత్ర 30వ రోజున పెనుగొండనుంచి ప్రారంభమై ఐతంపూడి లో తణుకు నియోజకవర్గంలో ప్రవేశించే సమయంలో కొందరు వైసిపి పేటిఎం బ్యాచ్ ప్లేకార్డులు చేబూని అమరావతి రైతులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే అప్పటికే అమరావతి రైతుల పాదయాత్రకు వెన్నంటిఉన్న దెందులూరు మాజీ ఎమ్మెల్యేలు ఆరుమిల్లి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్ నేతృత్వంలో పలువురు రైతుల మద్దతు దారులు అమరావతిని రాజధాని చేయాలంటూ ప్రతినినాదాలు చేశారు. రైతులకు రక్షణ కవచంగా నిలచి యాత్రకు ముందుకు సాగించారు. పోటాపోటీగా టీడీపీ, వైసీపీ కార్యకర్తల నినాదాలు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. తర్వాత పోలీసులు రంగంలోకి దిగి అమరావతి రైతులను ముందుకు వెళ్లేలా దారిచూపారు. పెనుగొండ నుంచి ఇరగవరం మీదుగా వేల్పూరు వరకూ పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రను భగ్నంచేసేందుకు తణుకు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విఫలయత్నం చేశారు. ఒకరోజు ముందుగా రైతులను రెచ్చగొట్టేలా ఫేక్ యాత్ర అంటూ మాట్లాడారు. పాదయాత్రకు వ్యతిరేకంగా నిరసన తెలపాలని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చి రైతుల పాదయాత్ర కొనసాగే మార్గాల్లో వ్యతిరేక ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. ఐతంపూడిలో పాదయాత్రను అడ్డుకునేందుకు వైసీపీ పేటిఎం బ్యాచ్ ప్లకార్డులు, నల్లజెండాలు, నల్ల బెలూన్లతో యాత్రను అడ్డుకోవడానికి యత్నించారు. వైసీపీ శ్రేణులను పోలీసులు నిలువరించారు. అయితే పాదయాత్రను అడ్డుకోవాలని ప్రయత్నించే వారిని పట్టించుకోవద్దన్న రైతు జేఏసీ నేతలు ముందుగానే తమ బృందానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో వైసిపి పేటిఎం బ్యాచ్ రెచ్చగొట్టినా అమరావతి రైతులు,మద్దతుదారులు చిరునవ్వుతో ముందుకు సాగారు.

### పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వ వికృత చేష్టలు!

మహా పాదయాత్రను అడ్డుకోవడానికి ప్రభుత్వం వికృత చేష్టలకు పాల్పడుతోందని అమరావతి జెఎసి కన్వీనర్ శివారెడ్డి మండిపడ్డారు. కారుమూరి నాగేశ్వరరావు మూడు రాజధానులు అంటూ ఫ్లెక్సీలు పెట్టించి కవ్వింపులకు పాల్పడ్డారని అన్నారు. స్థానికంగా ఉన్న ఒకపోలీస్ అధికారి ప్లే కార్డులు పట్టుకున్న వారిని మాపై ఉసిగొల్పారని ఆరోపించారు. ఆ అధి కారిపై న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.

పేటియం బ్యాచ్ మమ్మల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారని మాకు ముందే తెలుసు. అందుకే సంయనం కోల్పోకుండా గాంధేయ మార్గంలోనే పాదయాత్ర నిర్వహించామని అన్నారు. మా పోరాటానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.వైసిపి నేతలు సిగ్గుమాలిన మాటలు మాట్లాడడం మానేస్తే మంచిదని శివారెడ్డి హితవు పలికారు.




### సంస్కారహీనమైన ప్రభుత్వం

జెఎసి కోకన్వీనర్ గద్దే తిరుపతిరావు మాట్లాడుతూ వైసిపి సర్కారు ఒక సంస్కారహీనమైన ప్రభుత్వమని దుయ్యబట్టారు. రేపల్లె నుంచే ఈ ప్రభుత్వం సంస్కారహీనమైన పనులు ప్రారంభించింది. మూడు రాజధానులు అంటూ వైసిపి నేతలు చిల్లర మనుషుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రి ఫోటోలతో మేము ఫేక్ యాత్రికులం అంటూ ఫ్లెక్సీలు పెట్టారు. మేము ఫేక్ కాదు.. ఇలాంటి నీచపు పనులు చేస్తున్న మీరే ఫేక్ అని అన్నారు. రాజ్యాంగ హక్కుతో మేము పాదయాత్రచేస్తుంటే మాపై విషప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు.మమ్మల్ని రెచ్చగొట్టేలా వైసిపి ఫ్లెక్సీలు పెడితే పోలీసులు ఫ్లెక్సీలు పెట్టిన వారికి, ఫ్లెక్సీలకి రక్షణ కలిస్తున్నారని ఆరోపించారు.మాకు రక్షణకల్పించాల్సిన పోలీసులు బాధ్యత మరిచి వ్యవహరిస్తున్నారని అన్నారు. మంత్రులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు.ఒక మంత్రి మాకు ఒళ్ళుబలిసింది అంటే, మరోమంత్రి మాది దండయాత్ర అంటాడు. ఇంకో మంత్రి శవయాత్రఅంటాడు,మరో మంత్రిమాపై దాడి చేయాలి అంటాడు, ఇంకొకరు కన్నెర్ర చేస్తానంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.దమ్ముంటే మంత్రులు రాజీనామాచేసి మూడు రాజధానులు రెఫరెండంగా ఎన్నికలకు వెళ్ళాలని సవాల్ విసిరారు. ఆ ధైర్యం లేక మాపై పొద్దున్నలేచింది మొదలు విషంచిమ్మడమే పనిగాపెట్టుకున్నారని అన్నారు.రాష్ట్ర భవిష్యత్తుకోసం భూములు ఇచ్చి నష్టపోయాం,రైతుల మీదఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని తిరుపతిరావు హెచ్చరించారు. పోలీసులపై ప్రైవేట్ కేసులు వేసి పోరాడేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు.

### నేటి పాదయాత్ర వివరాలు

అమరావతి మహాపాదయాత్ర 31వ రోజున తణుకు నియోజకవర్గంలోని వేల్పూరులో బుధవారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభమవుతుంది.మధ్యాహ్నం పైడిపర్రులో భోజన విరామం తీసుకుంటారు. 15కిలో మీటర్ల మేర కొనసాగే 31వ రోజు పాదయాత్ర నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరంలో ముగుస్తుంది.

# రైతుల పట్టాభూములపై కేతిరెడ్డి బినామీల కన్ను!

## పొలాలవద్దే టెంట్లు వేసుకుని అన్నదాతల కాపలా • అడుగడుగునా రైతులను బెదిరిస్తున్న వైసిపి నేతలు

## రైతులకు పరిటాల శ్రీరామ్ అండ • బాధితులతో కలసి ఆర్డీవోకు వినతి పత్రం







(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - ధర్మవరం)

ఎపి కమలహాసన్‌గా పేరొందిన ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి లీలలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. తన సరదాల కోసం ధర్మవరం చెరువును ఆక్రమించి 400మంది రైతులకు కన్నీరు మిగిల్చిన కేతిరెడ్డి బాగోతాన్ని చైతన్యరథం కొద్దిరోజుల క్రితం బట్టబయలు చేసింది. తన బినామీలతో రియల్ ఎస్టేట్ వెంచర్ వేయించి 15కోట్ల రూపాయల విలువైన 15ఎకరాల పట్టాభూములను ఆక్రమించడానికి చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి చేస్తున్న మరో ప్రయత్నం మా దృష్టికి వచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం-చిగిచర్ల మార్గంలో సూర్య ఎస్టేట్ పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి బినామీలు 45ఎకరాల్లో వెంచర్ వేశారు. అయితే ఈ వెంచర్ ను ఆనుకొని ఉన్న నలుగురు రైతులకు చెందిన మరో 15ఎకరాలను ఇందులో కలిపేసుకునేందుకు ఎమ్మెల్యే బినామీలు వ్యూహరచన చేశారు. ఇందులో భాగంగా 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే అధికారులను బెదిరించి పట్టాదారుల పేర్లను అన్ లైన్ రికార్డులనుంచి మాయంచేశారు. తాజాగా వేరొకరి పేర్లను రెవిన్యూ అధికారులు రికార్డుల్లో ఎక్కించారు. విషయం తెలుసుకున్న రైతులు కోర్టును ఆశ్రయించారు. ఈ విషయం కోర్టులో ఉండగానే 20రోజుల క్రితం కేతిరెడ్డి బినామీలు ఈ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించారు. తృణమో, ఫణమో ఇస్తాం, వెళ్లపొమ్మంటూ రైతులను బెదిరించారు. తమ స్వార్జితమైన భూములను వదులుకునేది లేదని తెగేసి చెప్పిన రైతులు గత 20రోజులుగా భూములవద్దే నిద్రాహారాలు మాని టెంట్లు వేసుకొని కాపలాగా ఉన్నారు. పోలీసులతో తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు.

### బాధితరైతులకు పరిటాల శ్రీరామ్ అండ

కేతిరెడ్డి బినామీలుగా ఉన్న వైసిపి నేతలు ఆక్రమిత భూమిలో విద్యుత్ పోల్స్ నాటేందుకు మంగళవారం ప్రయత్నించగా టిడిపి మహిళా నేతలు అడ్డుకున్నారు. పరిటాల శ్రీరామ్ సంఘటనా స్థలానికి వెళ్లి రైతులకు అండగా నిలిచారు. ఈ విషయమై బాధిత రైతులతో కలసి ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. సుమారు 90ఏళ్ల నుంచి సాగులో ఉన్న భూమిని మరొకరిపై రికార్డులు ఎలా మార్చారని శ్రీరామ్ ఆర్డీఓని ప్రశ్నించారు. దీనిపై కోర్టు కూడా బాధితులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా తహసీల్దార్ మాత్రం అన్ లైన్ లో పేర్లు మార్చారని తెలిపారు. పైగా ఆ భూమిని కొందరు నాయకులు స్వాధీనం చేసుకుంటున్నారని.. దీనికి పోలీసులు కూడా వత్తాసు పలుకుతూ రైతులను బెదిరిస్తున్నారని ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి, ఆయన అనుచరుల దౌర్జన్యాల కారణంగా ధర్మవరంలో మాకు భూమి ఉందని చెప్పుకునేందుకు స్థానిక ప్రజలు భయపడుతున్నారని పరిటాల శ్రీరామ్ దుయ్యబట్టారు.

### సూర్య ఎస్టేట్స్ ఎవరిది?

90ఏళ్లుగా సాగు చేసుకుంటున్న రైతుల భూమిని ఆక్రమించేందుకు వచ్చిన మారుతి ఎవరని యువనేత పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వ భూమిని, మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న సూర్య ఎస్టేట్స్ ఎవరిదని ఆయన నిలదీశారు. ఇప్పుడు ఈ ఎస్టేట్స్ ను మరింత విస్తరించుకునేందుకు బ్రోకర్లు, బినామీలు, రౌడీలు ముందుకొస్తున్నారని శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఎంత మంది భూముల్ని ఆక్రమిస్తారు.. ఎంత మందిని బెదిరిస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక్కడ మీరు విద్యుత్ పోళ్లు నాటండి.. నేను వచ్చి వాటిని తొలగిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే రైతులు అలుపెరగని పోరాటంతో తమ భూమిని నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నారని.. వీరికి టీడీపీ కూడా అండగా ఉంటుందన్నారు. అలాగే బస్టాండ్ సమీపంలో కూడా ఎమ్మెల్యే అనుచరులు భూమిని కాజేసే ప్రయత్నం చేశారని.. దాన్ని ఆయన లైట్ గా కొట్టిపారేస్తున్నారన్నారు. ఒక ఎమ్మెల్యేగా ఉండి ఇన్ని అక్రమాలు చేస్తుంటే.. అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకి సంబంధం లేకపోతే బాధితుల పక్షాన నిలబడాలని సవాల్ విసిరారు. వైసీపీ ఆగడాలు చూసి ధర్మవరం ప్రాంతంలో ఎవరైనా తమకు భూమి ఉందని చెప్పుకునే ప్రయత్నం కూడా చేయడం లేదన్నారు. ఎక్కడ భూమి ఉన్నా వారి కన్ను పడుతోందని.. ప్రభుత్వ స్థలాలు, వంక పోరంబోకులు కబ్జాలు చేస్తున్న వైసీపీ నేతలు వారు అద్దం ముందు నిలబడి వారే ఉమ్మేసుకుని పరిస్థితి ఉందన్నారు. పోలీసులు ఈ రౌడీలకు మద్దతు పలుకుతూ వారిని ఎదిరిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. కనీసం యూనిఫామ్ వేసుకున్నందుకు కాస్తైనా న్యాయంగా వ్యవహరించాలని శ్రీరామ్ కోరారు. ఇప్పటి వరకు బయటకు వస్తున్న బాధితులు కొందరేనని.. ఈ రాక్షస పాలనకు అంతిమ గడియలు వచ్చాయని.. బాధితులంతా ధైర్యంగా ముందుకొస్తే వారికి మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## జాతీయం
## NATIONAL NEWS



# సబ్బు సంచుల్లో హెరాయిన్ రవాణా

## రూ.47 కోట్ల విలువైన హెరాయిన్ స్వాధీనం

దిస్పూర్: అసోంలో సరిహద్దు రక్షణ దళం, పోలీసులు మంగళవారం సంయుక్తంగా నిర్వహిం చిన దాడుల్లో రూ.47 కోట్ల విలువైన హెరాయిన్ ను పట్టుకున్నారు. డ్రగ్స్ ముఠాకు చెందిన ట్రక్ డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరికొందరు నిందితులు పారిపోయారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. త్వరలోనే మరికొందరు స్మగ్లర్లను పట్టుకుంటామని అధికారులు చెప్పారు. మిజోరాం నుంచి కరీంగంజ్ మీదుగా త్రిపురకు ట్రక్కులో హెరాయిన్‌ను తరలిస్తున్నట్లు అధికారులకు సమా చారం అందించింది. దాంతో బీఎస్ఎఫ్, కరీం గంజ్ పోలీసులు మంగళవారం కరీంగంజ్ రైల్వే స్టేషన్‌కు సమీపంలో ట్రక్కును ఆపి తనిఖీ చేశారు. సబ్బు సంచుల్లో పెట్టి హెరాయిన్‌ను తరలిస్తున్నట్లు గుర్తించారు. డ్రైవర్ క్యాబిన్‌లో దాచిన 9.47 కిలో లు హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ.47.4 కోట్లు ఉంటుందని పోలీసు అధి కారులు తెలిపారు. కాగా, అసోంలో గత ఏడాది కాలంలో రూ.655 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. గతేడాది ఆగస్టు 1 నుంచి ఈ ఏడా ది ఆగస్టు 31 వరకు డ్రగ్స్ వ్యాపారంలో పాల్గొన్న 4,751 మందిని అరెస్టు చేసినట్లు ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి హిమంత బిస్వా శర్మ తెలిపారు.

### ములాయం అంత్యక్రియలకు

# భారీగా తరలివచ్చిన అభిమానులు





లక్నో, అక్టోబరు 11: సమాజ్‌వాదీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ భౌతికకాయానికి ఆయన స్వగ్రామం సైఫైలో మంగళ వారం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరి గాయి. కుమారుడు అఖిలేష్ యాదవ్ ములాయం చితికి నిప్పుపెట్టారు. ములాయంను కడసారి చూసేం దుకు నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. లక్షకుపైగా అభిమానులు వచ్చినట్లు అంచ నా. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర కుమా ర్, మాజీ ఎంపీ కంభంపాటి రామమోహన్‌రావు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ములాయం భౌతికకా యం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ములాయం పార్థీవదేహానికి నివాళులర్పించిన వారిలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి అధిత్యనాథ్, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత మల్లికా ర్జున ఖర్గే, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, యోగా గురువు బాబా రాందేవ్, ఎస్పీ రాజ్యసభ ఎంపీ జయాబచ్చన్, ఆమె కుమారుడు అభిషేక్ బచ్చన్ తదితరులు ఉన్నారు. ములాయంతో తనకు చిరకాల స్నేహముందని రాజ్ నాథ్ చెప్పారు. దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిం దన్నారు.ములాయం అంత్యక్రియలకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హాజరుకాలేక పోయారని, ఆయన తర ఫున తానుహాజరైనట్లు రాజ్‌నాథ్ తెలిపారు.

# డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లో బీర్ అమ్మకాలు

### జమ్మూ-కశ్మీర్‌లో బీజేపీ ఆగ్రహం



శ్రీనగర్, అక్టోబరు 11: జమ్మూ-కశ్మీర్‌లోని డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లో బీర్ అమ్మకాలను అనుమతిం చడంపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీర్, ఇతర రెడీ టు డ్రింక్ పానీయాల అమ్మకాలకు జమ్మూ-కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అను మతించారు. జమ్మూ-కశ్మీరు అడ్మినిస్ట్రేటివ్ కౌన్సిల్ సమావేశం మనోజ్ సిన్హా అధ్యక్షతన సోమవారం జరిగింది. డిపార్ట్ మెంటల్ స్టోర్స్ లో బీర్, ఇతర రెడీ టు డ్రింక్ బెవరేజెస్ అమ్మడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇందు కోసం జమ్మూ-కశ్మీరు మద్యం లైసెన్స్, అమ్మకాల నిబంధనలు - 1984, ఎక్సయిజ్ పాలసీని సవరించింది. పెట్రోల్ పంపులకు సమీపం లోని డిపార్ట్ మెంటల్ స్టోర్స్‌లో అమ్మకాలకు అను మతి ఇవ్వరు. డిపార్ట్ మెంటల్ స్టోర్స్‌లో బీర్ అమ్మకా లకు అనుమతి ఇవ్వడంపై జమ్మూ-కశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి, బీజేపీ నేత కవీందర్ గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల మతపరమైన మనోభావా లను గౌరవించాలని డిమాండ్ చేశారు. జమ్మూ అంటే దేవాలయాల నగరమన్నారు. డిపార్ట్ మెంటల్ స్టోర్స్‌లో బీర్ అమ్మకాలకు తాము వ్యతిరేక మని చెప్పారు.




### జీవితఖైదు అనుభవిస్తున్న వ్యక్తిపై
## అభియోగాలను ఉపసంహరణ



వాషింగ్టన్: మాజీ ప్రియురాలి హత్య కేసులో రెండుదశాబ్దాలుగా శిక్ష అనుభవిస్తున్న వ్యక్తిపై అభియోగాలను ఉపసంహరించుకున్నారు. ఈకేసు హిట్ పెడ్‌కాస్ట్ సీరియల్ కావడంతో ప్రపంచవ్యాప్త దృష్టిని ఆకర్షించింది. హేమిన్‌లీని 1999లో హత్య చేసినందుకు 41ఏళ్ల అద్నాన్ సయ్యద్ 2000 సంవత్సరం నుంచి జీవితఖైదు అనుభవిస్తున్నారు.సయ్యద్ ఎదుర్కొంటున్న హత్యా రోపణలను రాష్ట్ర న్యాయవాది ఉపసంహరించుకున్నారని మేరీల్యాండ్ పబ్లిక్ డిఫెండర్ కార్యాలయం తెలిపింది. అయనపై నేరాభియోగాలనుతొలగించినట్లు నిర్ధారిస్తున్నామని పబ్లిక్ డిఫెండర్ కార్యాలయానికి చెందిన టామీ జర్నా గిన్ ఎఎఫ్ పికి ఇమెయిల్‌లో తెలిపారు.



## డోనెట్స్కులో డజన్లకొద్దీ మృతదేహాల వెలికితీత

కీవ్: ఉక్రెయిన్ తిరిగిస్వాధీనం చేసుకున్న డొనెట్స్క్ పట్టణాల నుండి డజన్ల కొద్దీ పౌర మృతదేహాలను వెలికితీశారు. రష్యా బలగాల నుంచి విముక్తి పొందిన స్వియాటోగిర్స్క్, లైమాన్ పట్టణాలలో అధికారులు పౌరులను సామూహికంగా ఖననం చేసిన స్థలాలను కనుగొన్నారని ప్రాసిక్యూటర్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉక్రెయిన్‌లోని తూర్పు డొనెట్స్క్ ప్రాంతంలోని రెండు పట్టణాల్లో రష్యా దాడిలో మరణించిన డజన్ల కొద్దీ పౌరుల అవశేషాలను ఇటీవల మాస్కో బలగాల నుంచి తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు ఉక్రెయిన్ మంగళవారం తెలిపింది.

34 అవశేషాలు స్వియాటోగిర్స్కులో, మరో 44 లైమాన్‌లో వెలికి తీయబడ్డాయి. లైమాన్‌లోని ఒక స్మశానవాటికలో అధికారులు దాదాపు 110 సమాధులను కనుగొన్నారని ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. వెలికితీసిన మృతదేహాల్లో ఒక చిన్నారి వయసు కేవలం ఒక సంవత్సరం మాత్రమే.అ కుటుంబం మొత్తం పక్కనే సమాధి చేయబడిందని తెలిపారు. అనేక సామూహిక శ్మశానవాటికలను, చంపబడిన పౌరులు, బాధితుల సమాధులను కనుగొన్న తర్వాత రష్యా దళాలు దుర్వినియోగానికి పాల్పడుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపించింది. అయితే రష్యా ఈ ఆరోపణలను ఖండించింది.

# రష్యా చర్యలు మానవహక్కుల ఉల్లంఘనే!

### ఐక్యరాజ్యసమితి హ్యూమన్ రైట్స్ విభాగం ఆందోళన

జెనీవా: ఉక్రెయిన్‌పై రష్యా దాడులు యుద్ధ నేరాలకు దారితీయవచ్చని యునైటెడ్ నేషన్స్ పేర్కొంది. క్రిమియన్ ద్వీపకల్పాన్ని రష్యాకు కలిపే కీలకమైన వంతెనను ధ్వంసం చేసిన పేలుడుకు ప్రతీకారంగా రష్యా దళాలు సోమవారం ఉక్రెయిన్ అంతటా నగరాలపై 80 కంటే ఎక్కువ క్షిపణులను కురిపించాయని కైవ్ తెలిపింది. పౌరులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని ఉక్రేనియన్ నగరాలపై రష్యా మెరుపుదాడులు దిగడం యుద్ధ నేరాలతో సమానమని ఐక్యరాజ్య సమితి మంగళవారం తెలిపింది. దాడులు జరిగిన ప్రదేశం, సమయం దిగ్భ్రాంతికరమైనదిగా అభివర్ణించింది. ఈ దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టం ప్రకారం ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి ఉండవచ్చని యుఎన్ మానవ హక్కుల కార్యాలయ ప్రతినిధి రవినా షమ్‌దసాని జెనీవాలో విలేకరులతో అన్నారు. ఉద్దేశపూర్వకంగా పౌరులు, పౌర వస్తువులపై దాడులను నిర్దేశించడమంటే యుద్ధ నేరానికి సమానమని అన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం 19 మంది మరణించారని, 105 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అత్యవసర సేవలవిభాగం మంగళవారం తెలిపింది.ఈ దాడుల్లో కనీసం 12 మంది పౌరులు మరణించారని యుఎన్ హక్కుల కార్యాలయం తెలిపింది. రష్యా దాడులకు తెగబడిన ప్రదేశం, సమయం ప్రజలు పనికివెళ్లేటప్పుడు, పిల్లలను పాఠశాలకు తీసుకెళ్తున్నప్పుడువి కావడం దిగ్భ్రాంతిని కలిగిస్తోందని శామ్‌దసాని అన్నారు. కొన్ని దాడులు క్లిష్టమైన పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపించడంపై మేం తీవ్రంగా ఆందోళన చెందుతున్నామని అన్నారు. డజన్ల కొద్దీ నివాస భవనాలు, ముఖ్యమైన పౌర మౌలిక సదుపాయాలతో సహా అనేక పౌర వస్తువులు, కనీసం 12 ఇంధన సౌకర్యాలు ఎనిమిది ప్రాంతాల్లో దెబ్బతిన్నాయని తెలిపారు.



శీతాకాలం సమీపిస్తున్న సమయంలో కీలకమైన పవర్ స్టేషన్లు, లైన్‌లకు నష్టం జరగడం వల్ల పౌరుల రక్షణకు హాని కలిగించవచ్చని, ఇది ఉక్రెయిన్ పౌరుల్లో ఆందోళనలను పెంచుతుందని ప్రతినిధి చెప్పారు. పౌరుల మనుగడకు అవసరమైన వస్తువులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం నిషేధమని శామ్‌దసాని అన్నారు. మేము రష్యన్ ఫెడరేషన్‌ను దాడులు మరింత తీవ్రతరం చేయ వద్దని కోరుతున్నాం, ప్రాణనష్టం, పౌర మౌలిక సదుపాయాలకు నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు.

# విశాఖను హోల్‌సేల్‌గా అమ్మేస్తున్న వైసీపీ ప్రభుత్వం

● జగన్‌పై మండిపడ్డ విశాఖ టీడీపీ నేతలు



**విశాఖ (చైతన్యరథం) అక్టోబర్ 11:** విశాఖపట్టణాన్ని వైసీపీ ప్రభుత్వం హోల్‌సేల్‌గా అమ్మకానికి పెట్టిందని, రాజధాని పేరుతో విశాఖలోని భూముల్ని దోచుకునేందుకు జగన్‌రెడ్డి అండ్ కో ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం విశాఖలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏ2గా ముద్ర పడిన విజయసాయిరెడ్డి ఇప్పటికే ఒక్క విశాఖలోనే రూ.45వేల కోట్ల ఆస్తులు దోచుకున్నారని అన్నారు. విశాఖలో విశ్రాంత ఉద్యోగులు స్థిర పడ్డారని, వాళ్ళకి నిద్ర లేకుండా చేస్తున్నారని అన్నారు. విజయసాయి ఇంత దోపిడీ చేస్తుంటే సీఎం జగన్ ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలన్నారు. గత ఎనిమిది నెలలుగా విజయసాయిరెడ్డి తన అనుచరులతో కలిసి ఆస్తులు దోచేస్తున్నారని, దశపల్లా భూములు విషయంలో 10% అసలు యజమానికి 90% డెవలపర్ తీసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గర లక్ష గజాలు స్థలం బినామీ పేరుతో కొట్టేశారని పేర్కొన్నారు. విజయసాయిరెడ్డిపై సీబీఐ విచారణ కోరితే అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. కాకినాడ పోర్టు, బే పార్కును హెటిరోతో, కార్తీకవనం ప్రభుత్వభూమిలో రాడి సన్ బ్లూ హోటల్ కట్టారని అయ్యన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. రామానాయుడు స్టూడియో స్థలంలో జగన్ ఆయన సతీమణి కోసం ప్యాలెస్ కడుతున్నారేమో, విశాఖ బీచ్‌కి వెళ్లాలంటే టిక్కెట్ తీసుకోవాలేమో, కేజీహెచ్‌కు భారతి హాస్పిటల్‌గా పేరు మారుస్తారేమోనని అయ్యన్న పాత్రుడు ఎద్దేవా చేశారు. అమరావతి రైతులకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని, పాదయాత్రలో పాల్గొన్న మహిళలు పట్ల అనుచితంగా మాట్లాడిన వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. నిజంగా వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే విశాఖ స్టీల్ ప్లాంట్, గంగవరం పోర్టు, ఉత్తరాంధ్ర అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టుల గురించి ఎందుకు పోరాటం చేయడం లేదని ప్రశ్నించారు.

**ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పాలి: చినరాజప్ప**

అమరావతి రైతులు పాదయాత్రను అడ్డుకుంటామని వైసీపీ నాయకులు మాట్లాడటం అర్థరహితమని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి గత మూడున్నరేళ్లలో ఏం చేశారో చెప్పాలని మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పాదయాత్ర చేస్తుంటే వైసీపీ నాయకులు భయం పట్టుకుందని, కాబట్టే రౌండ్ టేబుల్ మీటింగ్‌లు పెట్టి ప్రజలకు అవాస్తవాలు చెబుతున్నారని అన్నారు. విశాఖలో హుద్ హుద్ తుఫాన్ వస్తే చంద్రబాబు ఇక్కడే ఉండి సహాయక కార్యక్రమాలు చేపట్టారని, జగన్ మాత్రం కన్నెత్తి చూడలేదన్నారు. వికేంద్రీకరణకు జగన్ అనుకూలమైతే 151 మంది ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించాలని చినరాజప్ప మండిపడ్డారు.

# ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్ని దోచేస్తున్న జగన్‌రెడ్డి

● మండిపడ్డ బికే పార్థసారథి

**సత్యసాయిజిల్లా (చైతన్యరథం) అక్టోబర్ 11:** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... ప్రజలను మోసం చేస్తూ దోచుకోవడం లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నాడని బికే.పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం తుంగోడు గ్రామ పంచాయతీ కావేటి నాగేపల్లిలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...జగన్‌రెడ్డి పాలనలో జనం బతికే పరిస్థితి లేదని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనను ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో నిత్యావసర ధరలు ఏవిధంగా ఉన్నాయి, ప్రస్తుతం ఏ విధంగా ఉన్నాయని మహిళలను ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతంగా పెరిగిన విషయాన్ని వివరించారు. అమ్మఒడి వేసి నాన్నబుడ్డి ద్వారా మూడింతల సొమ్ము దోచుకుంటున్నాడని, అభివృద్ధి మరచి అప్పుల ఆంధ్రప్రదేశ్‌లా ఏపిని జగన్ మార్చేశారని ప్రజలకు వివరించారు. జగన్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అభివృద్ధి మరిచి ప్రశ్నించిన ప్రతిపక్షనేతలపై దాడులు చేస్తు అరెస్టులు చేస్తున్నారన్నారు. రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలు ఇవ్వలేదు. ఉద్యోగాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఉండడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే




మీ గ్రామానికి వస్తే చొక్కా పట్టుకొని అభివృద్ధిపై నిలదీయాలన్నారు. అనంతరం కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గం స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దసపల్లా భూముల్ని కాజేస్తున్న జగన్‌రెడ్డి అండ్ కో : దేవినేని

**మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 11:** వైసీపీ నేతలు విశాఖలో దసపల్లా భూమిని కాజేస్తున్నారని టీడీపీ నేత దేవినేని ఉమ ఆరోపించారు. స్థలాలపై తాడేపల్లి ప్యాలెస్ కన్నుపడిందని విమర్శించారు. విజయసాయి రెడ్డి ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రను దోచుకోవడం.. దాచుకోవడమేనా అభివృద్ధా అంటే? అని మండిపడ్డారు. జగన్ రియల్ ఎస్టేట్ కంపెనీలకు పూర్తి బినామీ విజయసాయేనని ఆరోపించారు.

# జగన్‌రెడ్డి పాలనలో అష్టకష్టాలు పడుతున్న జనం

● పెదవేగిలో చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



**దెందులూరు (చైతన్యరథం) అక్టోబర్ 11:** జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారని, నిత్యం ప్రజలపై భారాలు మోపి దోచుకుంటున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్‌ఛార్జీలు, నిత్యావసరాల ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ పెదవేగి మండలం జనంపేట గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను ఆయన ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు పట్టవా?

● నియోజకవర్గ రోడ్లపై కొండపల్లి అప్పలనాయుడు ఆగ్రహం



**గజపతినగరం (చైతన్యరథం) అక్టోబర్ 11:** సొంత క్వారీ వ్యాపారం కోసం రోడ్డు వేసుకున్న అప్పలనరసయ్యకి ప్రజలకు అవసరమైన రోడ్లు కనపడవా? అని గజపతినగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కొండపల్లి అప్పలనాయుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే అప్పలనారసయ్య రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గజపతినగరం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కొండపల్లి అప్పలనాయుడు, నాయకులతో కలసి గుంతల చుట్టూ సున్నం వేసి నిరసన తెలియజేసిన అనంతరం గుంతల రోడ్లలో వాహనాలు జాగ్రత్తగా నడుపుతున్న డ్రైవర్లకు పువ్వులు ఇచ్చి అభినందన తెలియజేశారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రోడ్లు నిర్వహణ తీరు సరిగ్గా లేక అనేకమంది ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు ఇంకా అధ్వాన్నంగా ఉన్నాయని, దానికి గజపతినగరంలో ఉన్న ప్రధాన రోడ్డే నిదర్శనమని అన్నారు. ప్రస్తుత శాసనసభ్యులు బొత్స అప్పలనారసయ్యకి ప్రజా సమస్యలు అసలు పట్టడం లేదని, తన క్వారీ వ్యాపారం కోసం బొండపల్లి మండలం వేంద్రం గ్రామం వద్ద రోడ్డు వేసుకున్నారని, అదే చిత్తశుద్ధి మిగతా చోట్ల కూడా ఉండి ఉంటే బాగుంటుందని హితవు పలికారు.

# ఉత్తరాంధ్రకు ఏం చేశారో వైసీపీ నేతలు చెప్పగలరా?

● గుండ లక్ష్మీదేవి సూటి ప్రశ్న




**శ్రీకాకుళం (చైతన్యరథం) అక్టోబర్ 11:** మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గుండ లక్ష్మీదేవి వ్యాఖ్యానించారు. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని, తమ మంత్రి పదవులు కాపాడేందుకే ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర రాజధానిని మార్చే అధికారం అసెంబ్లీకి లేదని ఆ విషయం తెలిసే రాజధాని మార్పు కోసం అసెంబ్లీకి విశిష్ట అధికారాలు కావాలంటూ వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్లమెంటులో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టారన్నారు. ఈ నేపథ్యంలోనే మూడు రాజధానులపై కేసును హైకోర్టులో వెనక్కి తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో సమస్యలు, ప్రధానంగా అమరావతి రైతుల పాదయాత్ర నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి మూడు రాజధానుల అంశాన్ని వైసీపీ నాయకులు తెరపైకి తీసుకువచ్చారని ఆరోపించారు. ఉత్తరాంధ్రపై ప్రేమ, అభిమానం వుంటే గడచిన మూడేళ్లలో ఇక్కడ ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని లక్ష్మీదేవి డిమాండ్ చేశారు. శాంతికాముకులుగా వుండే ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొట్టడం సరికాదన్నారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ రాజీనామా ఒత్తిదేనని కొట్టిపారేశారు. వైసీసీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి వుంటే ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బగ్గు రమణమూర్తి, మాదారపు వెంకటేష్, పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు, రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి చింతు సుధాకర్, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి కోల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వ్యాపారమే ప్రధాన ధ్యేయంగా జగన్‌రెడ్డి పాలన

● నిబంధనలకు విరుద్ధంగా నెల్లూరులో బార్ షాప్‌ల ఏర్పాటు...

● చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతల డిమాండ్



**నెల్లూరు (చైతన్యరథం) అక్టోబర్11:** తాను అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో దశలవారీగా మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక మద్యం వ్యాపారమే ప్రధాన లక్ష్యంగా మార్చుకుని ప్రభుత్వాన్ని మద్యం ఆదాయంపై మాత్రమే నడిపిస్తున్న జగన్‌రెడ్డికి రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదని టీడీపీ నాయకులు సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులో నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపులకు, బార్లకు లైసెన్స్‌లు ఇవ్వడాన్ని తప్పుబడుతూ ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. 34వ డివిజన్ పొదలకూరు రోడ్డులో సీ9 అనే పేరుతో నిబంధనలకు విరుద్ధంగా నూతన బార్‌కు ఎక్సైజ్ శాఖ అధికారులు లైసెన్స్‌లు ఇవ్వడం జరిగిందని, ఇది పూర్తిగా విరుద్ధమని మండిపడ్డారు. ఈ విషయం గత 15 రోజుల క్రితమే తాము స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధికారి ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఇకనైనా ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని లేదంటే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఈదర శ్రీనివాసులు, మల్లీ సుబ్రహ్మణ్యం, చెంచయ్య, దేవరకొండ ప్రసాద్, రాజా రాజేష్, సత్తర్ రబ్బాని, శేషు, నవీన్, మణికంఠ, సాజీద్, సంతోష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్పుపై రాయచోటిలో ప్రజా బ్యాలెట్

● రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



**రాయచోటి (చైతన్యరథం)అక్టోబర్ 11:** ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం పేరు కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ సంబేపల్లి మండల తసీల్దార్ ఆఫీస్ నందు టీడీపీ శ్రేణులు నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డెప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి సంఘీభావం తెలిపి, ప్రజా బ్యాలెట్‌ను ప్రారంభించారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష, మాజీ జడ్పీటీసీ నరసరెడ్డి, మండల అధ్యక్షులు రెడ్డెయ్య, దుద్దేలా రమేష్ రెడ్డి, గోపినాద్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ విశ్వనాదరెడ్డి, మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సత్యరెడ్డి, కునాసి సుబ్బరాజు యాదవ్, నారా ప్రభాకర్ నాయుడు, కందూరి నాగేశ్వర్ నాయుడు, దుద్దేలా హరినాద్ రెడ్డి, గుణ్ణికుంట్ల సిద్దారెడ్డి, రాజశేఖర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు,కొల్లపారం సుబ్బారెడ్డి, గురుగించకుంటా కొండారెడ్డి, ఆవుల సుబ్బయ్య, మట్లి శ్రీనివాస్ నాయుడు, సాయి, కునాసి హరిప్రసాద్, బాబు, రఘునాథ, వెంకటరమణ, రెడ్డేయ్య, పప్పులరెడ్డెప్ప తరితరులు పాల్గొన్నారు.

# చిల్లర వేషాలు వద్దు : కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి

● ఎన్టీఆర్ బిడ్డలను విమర్శించే స్థాయి నీకు లేదు



**నెల్లూరు (చైతన్యరథం) అక్టోబర్ 11:** తెలుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పుట్టిన తెలుగుదేశం పార్టీపై మాజీ మంత్రి అనిల్ చిల్లర విమర్శలు చేస్తున్నారని టీడీపీ నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ మీద విమర్శలు చేసే ముందు త్వరలో భూస్థాపితం కాబోతున్న వైసీపీ గురించి ఆలోచించుకోవాలని హితవు పలికారు. నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... అనిల్ కుమార్ యాదవ్ చిల్లర మాటలు, చిల్లర వేషాలు వేస్తున్నారని, ఆ వేషాలు తగ్గించుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని మండిపడ్డారు. అనిల్ మాటలకు ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ బిడ్డలు గొప్ప వ్యక్తులని వాళ్లందరూ అన్ని రంగాల్లో స్థిరపడ్డారన్నారు. బాలయ్య బాబు రాజకీయ రంగంతో పాటు ఆస్పత్రిని ఏర్పాటు చేసి ఎంతో మందికి ప్రాణాలు నిలుపుతున్నారని గుర్తు చేశారు. అనిల్ త్వరలో రాజకీయంగా సమాధి కాబోతున్నాడని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో నిర్మించిన ఎన్టీఆర్ హౌసింగ్‌ను లబ్దిదారులకు ఇవ్వలేని అసమర్ధుడు అనిల్... పార్కులని తమ హయాంలో పూర్తి చేస్తే తామే పూర్తి చేసినట్లు పబ్లిసిటీ చేసుకుంటున్నారని అన్నారు. పెన్నానదిలో ఉండే వంద కోట్ల ఇసుకను మాయం చేసిన అవినీతిపరుడు అనిల్... ఆర్భాటంగా ప్రారంభించిన నెల్లూరు బ్యారేజీని మర్నాడే మూసేశారని, ప్రజలను మోసం చేసేందుకే బ్యారేజీని ప్రారంభించారని అన్నారు.

## బార్ల ఓనర్ల దగ్గర నుంచి నాలుగు కోట్లు..

నెల్లూరు సిటీ నియోజకవర్గంలో ఉండే బార్ల ఓనర్ల దగ్గర నుంచి అనిల్‌కుమార్ యాదవ్ నాలుగు కోట్లు దండుకున్నాడని కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యాన్ని అధిక ధరలకు అమ్ముకోమని బార్ ఓనర్లకు అనిల్ చెప్పారని.. అందుకోసమే నాలుగు కోట్లు కమీషన్ తీసుకున్నాడని, ఈ విషయాన్ని నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. జగన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో అసహనం మొదలైందని, రాబోయో రోజుల్లో జగన్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రతినిత్యం ప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో బాదుడే బాదుడు కార్యక్రమం చేపడతామని శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ పిట్టి సత్యనాగేశ్వర్‌రావు, బీసీ సెల్ పార్లమెంట్ అదేక్షులు కప్పిర శ్రీనివాసులు, కువ్వారపు బాలాజీ, మైనార్టీ జిల్లా అధ్యక్షులు మొయినుద్దీన్, ప్రశాంత్, ఖదీర్ బాషా, పుట్ట అజయ్,ఆకుల హనుమంతురావు, సుభాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# 2024లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● అవనిగడ్డలో టీడీపీ శ్రేణులతో పంతాని మురళీధర్‌రావు సమావేశం



అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 11: 2024లో పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు నియోజకవర్గంలో మండలి బుద్ధప్రసాద్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పంతాని మురళీధర్‌రావు శ్రేణులకు సూచించారు. మంగళవారం అవనిగడ్డలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ సమస్యలు, పార్టీ సభ్యత్వంపై చర్చించారు. వారానికి రెండు మూడు రోజులు నియోజకవర్గంలో పర్యటిస్తానని, పార్టీని సమన్వయం చేసి గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పార్టీ గెలుపులో తనవంతు సాయం చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, మెడ బలిమి మల్లికార్జునరావు, బండే శ్రీనివాసరావు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు, బచ్చు రఘునాథ్, మండలి రామ్మోహన్రావు, లుక్కా శ్రీనివాసరావు, విశ్వనాథుని మురళి, బడే వీరబాబు, మద్దూరి కాంతారావు, తోట రాంబాబు, కూరాకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపే మన లక్ష్యం

● శ్రేణులకు రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపు



రామచంద్రపురం (చైతన్యరథం) అక్టోబర్11: 2024లో పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. బూత్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం, సభ్యత్వ నమోదు ప్రక్రియకు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఇప్పటి నుండి ప్రతీ క్లస్టర్‌కు సంబంధించి 500 సభ్యత్వాల చొప్పున విధిగా నమోదు చేయించాలన్నారు. ఈ సమావేశంలో గరికపాటి సూర్యనారాయణమూర్తి, క్లస్టర్ కో ఆర్డినేటర్ కడియాల రాఘవన్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సలాది సాయిబాబు, మరివాడ చిన్నికృష్ణ, మేడిశెట్టి సూర్యనారాయణ, సలాది రమేష్, జాస్తి విజయలక్ష్మి, బలుసు శివప్రసాద్, కొనసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతులకు అండగా నిలుద్దాం!

● రైతులకు మద్దతుగా14న కడియం మండలంలో సంఘీభావ యాత్ర

● ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



కడియం (చైతన్యరథం) అక్టోబర్ 11: అమరావతి రైతులకు అండగా నిలుద్దామని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం కడియంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,ఎంపిపి వెలుగుబంటి వెంకట సత్యప్రసాద్ నివాసం వద్ద మండల పార్టీ అధ్యక్షులు వెలుగుబంటి రాఘురామ్ (నాని) అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్లబుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ అమరావతి రైతుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. అమరావతినే రాజధానిగా కొనసాగించాలని రైతులు చేస్తున్న మహాపాదయాత్రకు స్వచ్ఛందంగా అందరూ సహకరించాలన్నారు. ఈనెల 17వ తేదీ అమరావతి రైతుల మహా పాదయాత్ర తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ప్రవేశిస్తుందని వారికి ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పార్టీ శ్రేణులంతా పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి, ఎం.పి.పి ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కరించలేని పరిస్థితుల్లో ఉన్న వైసీపి ప్రభుత్వం ఇక మూడు రాజధానుల నిర్మాణం ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రైతుల మహా పాదయాత్రకు మద్దతుగా ఎమ్మెల్యే గోరంట్ల సూచనతో ఈనెల 14వ తేదీన స్థానిక రైతులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కడియం మండలంలో సంఘీభావ యాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులంతా సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సర్పంచ్ అన్నదేవుల చంటి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, పత్తిపాటి రామారావు చౌదరి, పాలపర్తి ప్రకాష్ కుమార్,బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు వితాని శివరామకృష్ణ, వరగోగుల వేంకటేశ్వరరావు, గుత్తుల కృష్ణ, వాసంశెట్టి నాగబాబు, ముమ్మిడి దేవి, మర్రెడ్డి రమేష్, జల్లి కృపారావు, బోరుసు వేంకటేశ్వరరావు, శీలం రవి, వరగోగుల సత్యనారాయణ, కనికెళ్ల బుల్లియ, తమెళ్ళ వెంకటేశ్వరరావు, వనుం సూరిబాబు, అనసూరి గోవింద్, దేవళ్ళ రాంబాబు, కాయల సత్యనారాయణ, ముత్తబత్తుల విజయ, హేమలత, బండి నాగమణి, సిద్దిన త్రివేణి తదితరులు పాల్గొన్నారు

# మూడు రాజధానులకు అనుకూలమైతే 150 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి : వికాస్ హరికృష్ణ




కడప (చైతన్యరథం) అక్టోబర్ 11: మూడు రాజధానులకు మద్దతుగా విశాఖ జిల్లా చోడవరం ఎమ్మెల్యే మాత్రమే రాజీనామా చేశారంటే మిగతా 150 మంది ఎమ్మెల్యేలు అంతా అమరావతికి మద్దతు పలికినట్లు కదా, అలాకాకుండా ముఖ్యమంత్రి సహా మిగిలిన ఎమ్మెల్యేలు, మంత్రులు మూడు రాజధానులు కావాలనుకుంటే చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదర్శంగా తీసుకొని అందరూ రాజీనామా చేయాలని కడప జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాట తప్పం మడమ తిప్పమని ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డితో సహా అందరూ అమరావతికి మద్దతిచ్చి ప్రజలకు అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తామని నమ్మబలికి, అధికారంలోకి రాగానే మూడు రాజధానులు రాగం ఎత్తుకుంది మీరు కాదా అని నిలదీశారు. ఇప్పటికే చిన్న రాష్ట్రం అని అసెంబ్లీ సాక్షిగా పలికి, మీరు అధికారంలోకి రాగానే పెద్ద రాష్ట్రంగా మారిందా లేక దోచుకోవడానికి, దాచుకోవడానికి మూడు రాజధానులను ప్రకటించారా అని రాష్ట్రంలోని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం మీది కనుక, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీని ఆదర్శంగా తీసుకొని అందరూ రాజీనామా చేయాలని, లేదటంటే అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి సుబ్బరాయుడు, 44వ డివిజన్ ఇన్‌ఛార్జ్ పఠాన్ ఖాజా పీర్, టీడీపీ సీనియర్ నాయకుడు సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో చర్చ జరగాలి : కందుల



మార్కాపురం (చైతన్యరథం) అక్టోబర్ 11: ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చర్చ జరిగేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పొదిలి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ కన్వీనర్లు, నాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ప్రతి బూత్ కమిటీ కన్వీనర్, నాయకులు ఓటరు వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను నాయకులు నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చేపట్టాలన్నారు.

# ఉత్తరాంధ్రకు ఏం చేశారో వైసీపీ నేతలు చెప్పాలి



పాతపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 11: మూడు రాజధానులపై కపట ప్రేమ చూపిస్తున్న ఉత్తరాంధ్ర మంత్రులు, స్పీకర్ తమ్మినేని మూడున్నర సంవత్సరాలుగా ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కలమట వెంకట రమణమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కలమట క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉత్తరాంధ్రపై వైసీపీ నేతలకు అంతటి ప్రేమే ఉంటే మన శ్రీకాకుళం జిల్లా పూర్తిగా వెనకబడి ఉంది కాబట్టి, శ్రీకాకుళం జిల్లాను రాజధానిగా ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి మంత్రులుగా ఉన్న ధర్మాన, బొత్స, తమ్మినేని వంటి నేతలు తమ ఆస్తులు కాపాడుకోవడం కోసం రాజకీయ డ్రామాలుడుతున్నారని అన్నారు. వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రజల దాహర్తి తీర్చిందుకు ఉపయోగపడే వంశధార ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ప్రాజెక్టులో 90 శాతం పనులు టీడీపీ ప్రభుత్వం చేపట్టిందని, మిగిలిన 10 శాతం పనులు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. వంశీధార-నాగావళి నదుల అనుసంధానం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని నిలదీశారు. వంశధార నది ప్రవహిక ప్రాంతంలో పంట భూములు ప్రతి ఏటా ముంపుకు గురవుతున్నాయని, మా ప్రభుత్వంలో ఆ పంటపొలాలు పోకుండా రైతాంగంనికి పూర్తిగా బాసటగా నిలుస్తూ రూ.1100వేల కోట్లు రూపాయలుతో కరకట్టలు మంజూరు చేసి పనులు ప్రారంభింస్తే మీ ప్రభుత్వం వచ్చి ఆ పనులు ఆపేవేసి మూడు సంవత్సరాలు అవుతున్నా నేటికి ఆ పనులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. అధికారంలోకి రావడం కోసం అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని చెప్పిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక మాటమార్చి జగన్‌రెడ్డి మాట తప్పాడారని అన్నారు.

# జగన్‌రెడ్డి బాదుడుకు జనం బలి : భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు (చైతన్యరథం) అక్టోబర్11: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యులు బతికే పరిస్థితి లేదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొండాపురం మండలం రేగడి పల్లి, వెంకటాపురం, బ్రాహ్మణ పల్లి గ్రామాలలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ప్రభుత్వ విధానాలను ఎండగుడూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఇటు రాష్ట్రంలోనూ గ్రామాలలోను చేసిన అభివృద్ధి పూర్తిగా శూన్యమని, సంక్షేమ పథకాల మాటున అవలంబిస్తున్న అవినీతి, దుర్మార్గపు చేష్టలను రాష్ట్ర ప్రజలు గమనించి ఇకనైనా మేలుకొని ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని లేకపోతే అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తున్నారని అన్నారు. శక్తికి మించిన అప్పులు చేసి రాష్ట్రాన్ని "అప్పుల ఆంధ్రప్రదేశ్ "గా మారుస్తారని అన్నారు. తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. 2023లో జరిగే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కోసం ఉద్యోగస్తులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున ఓటు నమోదు చేసుకొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని గాలి కొదిలేసిన జగన్‌రెడ్డి : ఎం.దారునాయక్



పల్నాడు (చైతన్యరథం) అక్టోబర్ 11: అభివృద్ధిని గాలికొదిలేసిన జగన్‌రెడ్డి కేవలం గాలి ప్రచారం చేసుకుంటూ ప్రజల్ని నట్టేట ముంచుతున్నాడని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.దారునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి గురించి ఎవరైనా అడిగితే ప్రభుత్వం వెంటనే లేనిపోని నాటకాలు ఆడుతూ... ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆనాడు అధికారంలోకి రావడం కోసం అమరావతినే రాజధానిగా ఉంటుందని ప్రకటించిన జగన్‌రెడ్డి... అనంతరం మూడు రాజధానుల పేరుతో మడమ తిప్పారని మండిపడ్డారు. గిరిజన భూములను దోచుకోవడం కోసమే విశాఖపట్నం చుట్టు పక్కల ఉన్న గిరిజన ప్రాంతాల్లో ఎంపీ విజయసాయిరెడ్డి మనుషులు తిరుగుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అంటే ఈ రోజు పక్క రాష్ట్రాల్లో కూడా నవ్వుకుంటున్నారని, రాష్ట్రంలో వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు చేస్తున్న దోపిడీని ఈటీవీ, టీవి5, ఏబీఎన్‌లు ఎప్పటికప్పుడు చూపిస్తుందన్న అక్కసుతో వారిపై ఆరోపణలు చేయటం జగన్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు మాట్లాడుతూ 33 వేల ఎకరాల భూములు ఇచ్చిన రాజధాని రైతులు పాదయాత్ర చేస్తుంటే వారి పై వైసిపి నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జగన్ తన మనసు మార్చుకొని ఏకైక రాజధాని అమరావతిని కొనసాగే విధంగా పరిపాలన చేస్తే ప్రజలు హర్షిస్తారని, లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలే గుణపాటం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భూక్యా బాలాజీ నాయక్, ఎస్టీ నాయకులు ఖిలావత్ కొండలు నాయక్, కాంద్రతి సాంబయ్య, పెరికల రాయప్ప పాల్గొన్నారు.

# దుర్గమ్మ దర్శనాన్ని సామాన్య భక్తులకు దూరం చేయొద్దు

**● దర్శన టిక్కెట్లు పెంపుపై ఆగ్రహం వ్యక్తం చేసిన వెలగపూడి శంకరబాబు**



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్11: ఇంద్రకీలాద్రిపై కొలువు దీరిన భక్తుల కొంగు బంగారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో అంతరాలయ దర్శనం టికెట్ ధరను ఇటీవల రూ.300ల నుంచి రూ.500లకు పెంచిన నేపథ్యంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, దుర్గామల్లేశ్వర దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు వెలగపూడి శంకరబాబు మంగళవారం ఉదయం ఆలయ కార్యనిర్వహణాధికారిణి భ్రమరాంభను కలిసి దర్శనం టికెట్ ధరను పెంచకుండా యధావిధిగా కొనసాగించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకరబాబు మాట్లాడుతూ సామాన్య, పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన భక్తులు అమ్మవారికి చెప్పుకుంటే తమను కష్టనష్టాల నుండి గట్టెక్కిస్తుందనే విశ్వాసంతో అను నిత్యం అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారని, ఇటువంటి సమయంలో టిక్కెట్లు ధరలు పెంచి సామాన్య భక్తులను అమ్మవారి దర్శనానికి దూరం చేయడం సరైంది కాదన్నారు. గతంలో అమ్మవారి లడ్డు ప్రసాదం మరియు కనకదుర్గ ప్రభ పుస్తకం ఉచితంగా ఇచ్చే విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం కార్యదర్శి గుడపాటి పద్మశేఖర్, ఇట్టా పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు వేగంగా చేపట్టండి

**● జయమంగళ వెంకటరమణ**



కైకలూరు (చైతన్యరథం) అక్టోబర్ 11: చిన్నపాటి వర్షానికే రహదారులన్నీ నీట మునిగి చెరువుల్ని తలపిస్తున్నాయని కైకలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కైకలూరు మండలం కైకలూరు వెలమపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పారిశుద్ధ్య పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడం వల్లే అనే ప్రాంతాల్లోని మురుగునీరు, వరద నీరు కలిసి ప్రజలు అనేక అనారోగ్యానికి గురౌతున్నారని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి, మాజీ జడ్పీటీసీ సభ్యులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షులు తెంటు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తించాలి

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి

● మండిపడ్డ కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 11: రాష్ట్రంలో వాల్మీకి, బోయలకు ఎస్టీ హోదా పునరుద్ధరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంతులేని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. వాల్మీకులకు ఎస్టీ పునరుద్ధరణ కోసం రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు ఈశ్వరయ్య విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు మంగళవారం ఆయన సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా కాలవ మాట్లాడుతూ, వాల్మీకి, బోయల చిరకాల వాంఛ అయిన ఎస్టీ పునరుద్ధరణపై ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019ఎన్నికల సమయంలో స్పష్టమైన హామీలిచ్చారని గుర్తు చేశారు. మూడున్నరేళ్లు కావస్తున్నా ఇప్పటిదాకా అడుగు ముందుకు పడలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం 2017లో వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదన పంపిందన్నారు. అంతకుముందు ఇదే అంశంపై సమగ్ర అధ్యయనానికి చంద్రబాబు ప్రభుత్వం ప్రొఫెసర్ సత్యపాల్ కమిటీని నియమించిందన్నారు. సదరు కమిటీ సానుకూలంగా నివేదించిన అనంతరం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సిఫారసు కూడా పొంది అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. అప్పట్లో తాము పంపిన తీర్మానంపై మరిన్ని వివరాలు కావాలని కోరితే 2018లోనే వాటినీ సమర్పించామన్నారు. 019ఎన్నికల ముందు వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్పిస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్ర సమస్యలపై వివిధ సందర్భాల్లో ప్రధాని, కేంద్ర హోంమంత్రులకు సమర్పించిన వినతుల్లో ఎక్కడా వాల్మీకి, బోయల ప్రస్తావన జగన్ తేలేదన్నారు. వైసీపీ ఎంపీలు కూడా ఏనాడు తమ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన దాఖలాలు లేవన్నారు. అందువల్లే తమ డిమాండ్ సాధనకోసం మళ్ళీ ప్రత్యక్ష పోరాటాలకు దిగక తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వాల్మీకి, బోయలకు ఎస్టీ హోదాను పునరుద్ధరించాలని కాలవ డిమాండ్ చేశారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ సాగిన జ్యోతుల నవీన్ పాదయాత్ర

● రామకృష్ణాపురం, రాజుపాలెం ముక్కోలు వీరవరం గ్రామాలలో సాగిన ఏడవ రోజు పాదయాత్ర



కాకినాడ (చైతన్యరథం) అక్టోబర్ 11: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యకలపాలను వ్యతిరేకస్తూ... వైసీపీ చేస్తున్న రాక్షస పరిపాలనను అంతమొందించాలనే లక్ష్యంగా టీడీపీ యువనాయకుడు జ్యోతుల నవీన్ చేపట్టిన పాదయాత్ర మంగళవారం కిర్లంపూడి మండలంలో పూర్తియ్యింది. ఈ పాదయాత్రకు బొడ్డు వెంకటరమణ చౌదరి, కాకినాడ రూరల్ మాజీ ఎంపీపీ రాష్ట్ర కాపు నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు సంఘీభావం తెలియజేసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఏడవ రోజు పాదయాత్ర ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మీకు నేనున్నానని భరోసా ఇస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నవీన్ పాదయాత్ర చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్,ఆర్టీసీ, గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు ఇలా అన్ని విధాలుగా ప్రజల్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సంక్షేమ పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అమరావతి విషయంలో మాట తప్పిన జగన్‌రెడ్డి

● గద్దె రామ్మోహన్ మండిపాటు



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 11: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయిన ఏపీకి నూతన రాజధాని ఆనాడు అన్ని పార్టీ ఆమోదంతో అమరావతిని ఎంపిక చేయడం జరిగిందని, అమరావతి రైతులు సైతం ముందుకొచ్చి తమ భూముల్ని రాజధాని నిర్మాణానికి ఇచ్చిన తరుణంలో వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులంటూ ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని విజయవాడ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మండిపడ్డారు. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం 4వ డివిజన్ ఏపిఐఐసి కాలనీ గమేళాపాకల వద్ద ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మొబైల్ అన్నక్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు. అనంతరం రామ్మోహన్ మాట్లాడుతూ... మాటతప్పడం, మడమతిప్పడమే జగన్‌రెడ్డి ఆయన పార్టీ నాయకుల విధానమని, దీనికి రాజధాని అమరావతే నిదర్శనమన్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో కొందరు వైకాపా నాయకులు అమరావతే ఏకైకా రాజధానిగా ఉంటుందని ఘంటాపథంగా చెప్పారన్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో కొందరు వైకాపా నాయకులు రాజధానిని మార్చే ప్రసక్తేలేదంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడారని, కానీ ఆ రోజును ఆమాటలు మాట్లాడిన పెద్దమనుషులే నేడు మూడు రాజధాలంటూ మాటలు మార్చారన్నారు. మూడు రాజధానుల పేరిట వైసీపీ పబ్బంగడుపుకోవడానికి మాత్రమే నాటకాలాడుతుందని, పాదయాత్ర చేస్తున్న రైతులపై దాడులు చేస్తామంటూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, జోగి రమేష్ లాంటి నేతలు అమరావతిపై విష ప్రచారం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధానిని చంద్రబాబు త్వరగా కట్టడం లేదని, తాను గెలిస్తే అద్భుతమైన రాజధాని నిర్మిస్తానని, భూములిచ్చిన రైతులకు 200 గజాల స్థలం అధనంగా ఇస్తానంటూ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని గద్దె ప్రశ్నించారు. రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలిజేసి ప్రజల మద్దతు కోరడానికి శాంతియుతంగా పాదయాత్ర చేస్తుంటే, పాదయాత్ర చేయనివ్వమంటూ వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని, రైతుల పాదయాత్రకు హైకోర్టు అనుమతి ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకుంటే మంచిదన్నారు. మూడు రాజధానులకు అనుకూలగా ఏర్పాటు చేసిన జేఏసీలో అంతా వైసీపీ నాయకులే ఉన్నారని అన్నారు.

# ప్రజావ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడం కోసమే తెరపైకి మూడు రాజధానుల అంశం



ఏలూరు (చైతన్యరథం) అక్టోబర్ 11: రాష్ట్రంలో జగన్‌రెడ్డి సాగిస్తున్న దోపిడీ, ప్రజాకంటక పాలన పట్ల ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకత కారణంగా ఓటమి భయం పట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన మంత్రులతో వికేంద్రీకరణ జపం చేయిస్తున్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ధ్వజమెత్తారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర 40వ రోజుకు చేరింది. మంగళవారం స్థానిక 5వ డివిజన్‌లోని నాగేంద్ర కాలనీ, కనకదుర్గమ్మ గుడి దగ్గర నుండి నిర్వహించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించటంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను బడేటి చంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో తనపట్ల, ప్రభుత్వం పట్ల వ్యతిరేకత వచ్చినప్పుడల్లా దాన్ని పక్కదారి పట్టించేందుకు ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకురావడం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రాంతాలు, ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి హింసాత్మక అల్లర్లు జరిపించి పబ్బం గడుపుకోవాలని వైసీపీ ప్రభుత్వం కుట్రలకు సిద్ధమైందన్నారు. తమ పదవులను కాపాడుకునేందుకు మంత్రులు తమ స్థాయిని మరచి సి.ఎం చేతిలో తోలుబొమ్మలుగా మారి అమరావతి రైతులపై నోరు పారేసుకుంటున్నారని బడేటి చంటి ఆగ్రహం వ్యక్తంచేశారు. మూడు రాజధానుల పేరుతో వైసీపీ నాయకులు చేస్తున్న కృత్రిమ ఉద్యమానికి పరాభావం తప్పదన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు బతకలేని పరిస్థితి



● తిరుపతిలో సుగుణమ్మ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

**తిరుపతి (చైతన్యరథం) అక్టోబర్ 11:** పెంచిన విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసరల ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ తిరుపతి నగరంలోని 47వ డివిజన్‌లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రంలో నియోకవర్గ ఇన్‌ఛార్జ్ సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా వ్యతిరేక పాలనపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాన్ని ఇంటింటికి తిరిగి పంపిణి చేశారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు బతకలేని పరిస్థితులు కల్పించారని ఒకవైపు దోచుకోవడం, మరోవైపు బాదుడుతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. పెరిగిన ఛార్జీలకు నిరసనగా కొవ్వవత్తులు, అగ్గిపెట్టలు, విసన కర్రలు పంచుతూ నిరసన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి పాలనను ప్రజలు హర్షించడం లేదని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆమె వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ పరిశీలకుడు సురేంద్ర కుమార్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, రాష్ట్ర, జిల్లా మరియు తిరుపతి కార్పొరేటర్, నగర కమిటీ, యువత, మహిళా,47వ డివిజన్ కమిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో మోగుతున్న ధరల బాదుడు

● పొన్నూరులో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

**పొన్నూరు (చైతన్యరథం) అక్టోబర్ 11:** వైసీపీ పాలనలో జనంపై ధరల బాదుడు మోగుతోందని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు నాయకత్వంలో వీర నాయకునిపాలెం, శలపాడు గ్రామల్లో తెలుగుదేశం పార్టీ చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రంలో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎండగడుతూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ రాష్ట్రం ప్రగతి బాటలో నడవాలంటే జగన్ అరచాక పాలనను అంతమొందిస్తే కానీ సాధ్యంకాదని, సమిష్టిగా రాష్ట్ర భవిష్యత్ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. నిత్యావసర ధరల నుంచి పెట్రోలు, గ్యాస్, డీజిల్, సిమెంట్, ఇసుక, కూరగాయల



ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీల మోతతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది యువత ఉపాధి అవకాశాల కోసం ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పొన్నూరు టీడీపీ పరిశీలకుడు పెందుర్తి శ్రీనివాస్, రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



**మంగళగిరి (చైతన్యరథం) అక్టోబర్ 11:** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, మంగళగిరి పట్టణ టీడీపీ శ్రేణులు బాదుడే బాదుడు కార్యక్రం నిర్వహించారు. మంళగిరిలోని 5వ వార్డులో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ పెరిగిన నిత్యవసర సరుకులు వ్యత్యాసాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు మాట్లాడుతూ... ప్రజలు మళ్ళీ వైసీపీకి తమ అమూల్యమైన ఓటు వేసి పొరపాటు చేయొద్దని కోరారు. నిత్యవసర ధరలు, గ్యాస్, బస్సు చార్జీలు, విద్యుత్ చార్జీలు ,పెట్రోల్‌పై పెను భారం మోపి జగన్ సర్కారు సామాన్య ప్రజలను అధోగతి పాలు చేస్తుందన్నారు. ఇసుక, మద్యం, భూకబ్జాలు చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. కొత్తగా నిర్మాణాలు చేపట్టడం చేతకాని, జగన్ ప్రభుత్వం ఉన్న వాటి పేర్లను మార్చటం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అన్నం నాగబాబు, ఐదోవార్డ్ అధ్యక్షులు జొన్నాదుల వెంకట రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి అత్తులూరి నాగేశ్వరావు, నియోజకవర్గ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు భోగి వినోద్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, పట్టణ ఎస్సీలు ఉపాధ్యక్షులు సింహాద్రి రామారావు, నియోజకవర్గం టీఎన్‌టీయూసీ కార్య నిర్వహణ కార్యదర్శి చింత వెంకటేశ్వరరావు, పట్టణ తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్, కార్యదర్శి వంగర హనుమాన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తిరువీధుల బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఐడీ పోలీసులు కావాలనే ఇబ్బంది పెడుతున్నారు

● రావిపాటి సాయికృష్ణ ఆవేదన




**గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 11:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌పై జరుగుతున్న దాష్టికాన్ని ఖండిస్తున్నానని, అక్రమ కేసులలో అనవసరంగా క్షేత్ర స్థాయిలో ప్రజాసమస్యల పైన పోరాడేవారిని ఈవిధంగా కేసులతో సీఐడీ పోలీసులను ఉపయోగించి అధికారుల విలువైన సమయాన్ని వృధాచేస్తూ ఇబ్బంది పెట్టాలని చూడటం సిగ్గుమాలిన చర్య అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపైన పోరాడుతున్నాని, సీఐడీ సోషల్ మీడియా కేసులలో, అక్రమ కేసులలో బాధితులైన కార్యకర్తలకు పార్టీ ఆదేశానుసారం అండగా చివరివరకు నిలపడుతున్నాననే చెయ్యని పనికి నాపైన ఈ తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. ఏరోజు కూడా వ్యక్తిగత విలువలను దాటి అసభ్యకర బాష కానీ అసభ్యకర పోస్టులు నేను ప్రోత్సహించకపోయినా తనపై కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసుకు సంబంధించి న్యాయమే గెలుస్తుందని ఆయన ఆకాక్షించారు.

# ములాయం సింగ్‌కు వర్ల కుమార్ రాజా నివాళి



**పామర్రు (చైతన్యరథం) అక్టోబర్ 11:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ అకాలమరణానికి చింతిస్తూ పామర్రు పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ములాయం సింగ్ లాంటి నేతను కోల్పోవడం బాధాకరమని,టీడీపీతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ములాయం సింగ్ ఆత్మకు శాంతి కలగాలని కుమార్ రాజా కోరారు. ఈ కార్యక్రమంలో పామర్రు టౌన్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, టౌన్ సెక్రెటరీ రామాంజనేయులు,పెదపారుపూడి మండల సెక్రటరీ మసీముక్కు రాంబాబు, సీనియర్ నాయకులు పామర్తి శేఖర్, గోగం రామారావు, వెంకట నారాయణ, గొరిపర్తి చిరంజీవి, బోగిన అమరలింగేశ్వరావు, పార్లమెంట్ నాయకులు చాట్ల రమేష్, దాలపర్తి ప్రసాద్, తెలుగు యువత నాయకులు సందీప్, రమేష్, జయరాజు, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నారు
ఉత్తరాంధ్రకు మీరేమి చేశారు?
బొత్సా కుటుంబం - 23 ఏళ్ళు
ధర్మాన కుటుంబం - 33 ఏళ్ళు
గుడివాడ కుటుంబం - 67 ఏళ్ళు
తమ్మినేని సీతారం - 39 ఏళ్ళు
కోలగట్ల స్వామి - 18 ఏళ్ళు
కరణం ధర్మశ్రీ - 18 ఏళ్ళు
గొల్ల బాబురావు - 13 ఏళ్ళు
అవంతి - 13 ఏళ్ళు
ఇప్పుడెందుకీ
పొలిటికల్
డ్రామా?